بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu) వార పత్రిక

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి 6 సంచిక 48-49

వార్షిక చందా 575/-రూ॥

02-09 డిసెంబర్, 2021 క్రీ. శ. 02-09 ఫతహ్, 1400 హి. శ.

26 రబీఉస్సాని- 04 జమాదిఉల్ అవ్వల్ 1443 హి,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمْرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَكُنۡتُ عَلَيۡهِمۡ شَهِيۡدًا مَّا دُمۡتُ فِيۡهِمۡ ۚ فَلَمَّا تَوَفَّيۡتَنِىۡ كُنۡتَ اَنۡتَ الرَّقِيۡبَ عَلَيۡهِمۡ ؕ وَاَنۡتَ عَلٰى كُلِّ شَىۡءٍ شَهِيۡدٌ

అనువాదం: నేను వారిలో ఉన్నంత వరకు వారిని కనిపెట్టుయుంటిని. నీవు నాకు మరణమిచ్చిన తరువాత నీవే వారిని కనిపెట్టుచుండివి. నీవే ప్రతిదానికి సాక్షివి.

(మాయిదాహ్: 118)

**అరబి భాషను నేర్చుకోండి. ఎందుకనగా అరబి భాష పరిజ్ఞానం లేకుండా ఖుర్ఆన్ మజీద్‌ను అర్థం చేసుకోవడం సాధ్యంకాదు. కావున అనువాదంను చదవడం కొరకు, సాధ్యమై నంత మేరకు కొంచం కొంచంగా అరబి భాషను నేర్చుకోవ దానికి ప్రయత్నించాలి.**

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

నేను మీకు తెల్పు సత్యమేమనగా, తల్లి దండ్రులను వదిలి పెట్టిన వారెవ్వరు కూడ శుభములను పొందలేరు. కావున సదుద్దేశంతో, సద్భావనతో పూర్తి వినయ విధేయతలను ప్రదర్శిస్తూ అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) భోధనలకు అనుగుణముగా నడుచుకొనుటకు సిద్ధముగా ఉండుము. వినక పోయినచో మీఇష్టం. నచ్చజెప్పడం మా బాధ్యత.

నా జమాఅత్ సభ్యులకు నేను చేయు ఉపదేశమే మనగా, అరబి భాషను నేర్చుకోండి. ఎందుకనగా అరబి భాష పరిజ్ఞానం లేకుండా ఖుర్ఆన్ మజీద్‌ను అర్థం చేసుకోవడం సాధ్యంకాదు. కావున అనువాదంను చదవడం కొరకు, సాధ్యమై నంత మేరకు కొంచం కొంచంగా అరబి భాషను నేర్చుకోవ దానికి ప్రయత్నించాలి. నేటి కాలంలో అరబి భాషను నేర్చుకో వడం కొరకు చాలా సులువైన మార్గాలు వెలుగులోకి వచ్చాయి. ఖుర్ఆన్ మజీద్ పారాయణం చేయడం ప్రతి ముసల్మానుడి కర్తవ్యం. అలాంటప్పుడు అరబి భాషను నేర్చుకోకుండా, జీవితమంతయు ఆంగ్లం మరియు ఇతర ఇతర భాషలను నేర్చుకుంటున్నచో దాని అర్థమేమిటి?. కాని ఇక్కడ గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, ఇప్పుడున్నటు వంటి ప్రభుత్వం ఒక జాతిరూప ప్రభుత్వంగా ఏర్పడింది. కావున అట్టి జాతీయ ప్రభుత్వపు భాష కూడ జాతీయభాషగానే గుర్తింపు పొందు తుంది. కావున మీరు మీ భావాలను, ఆలోచనలను పూర్తి స్థాయిలో ప్రభుత్వానికి తెలియజేయడం కోసం ఆంగ్ల భాషను నేర్చుకోండి, ఆపై మీరు ప్రభుత్వంతో ప్రయోజనం పొందండి, ప్రభుత్వానికి మీరు సహకారాన్ని అందించండి.

దైవాదేశమే లేనిదే ఎవరికి ఎలాంటి ఇబ్బంది కల్గదు. దైవ సందేశహరులకు కూడ ఇబ్బందులు ఎదురైనాయి. కాని అవి ప్రేమారూపంను దాల్చి ఉ ంటాయి. వాటిలో ఒక విధమైన బోధనలు దాగి ఉ ంటాయి. ఆ కష్టకాలంలో దైవ ప్రవక్తలను అనుసరించు పవిత్ర అనుచర వర్గం తమ ఆచరణ, నడవడికల ద్వారా ఆ బోధనలను తెలియపరుస్తుంటారు. కాని కొందరికి దరిద్రం పట్టుకుంటుంది. అది వారు చేసుకున్న కృతాపరాధ ఫలితమే. మన్య్యఅమల్ మిస్ఖాల జర్రతిన్ షర్రయ్యరహు (జిల్‌జాల్:9) కావున మానవుడు ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం చేసుకుంటు ఉండాలి. అంతేగాక దుష్కార్యములు హద్దులు మీరకుండా చూసుకుంటూ ఉండాలి. లేనిచో దేవుని ఆక్రోషానికి బలైపోతారు.

దేవుడు ఎవరిపైనైన తన అనుగ్రహాన్ని కురిపించదల చినచో సాధారణముగా ప్రజల హృదయాలలో అతనిపట్ల ప్రేమా భిమానాలను కల్గిస్తుంటాడు. కాని ఎప్పుడైతే మానవుడు తన దుష్కార్య ములలో హద్దులు మీరుతాడో అప్పుడే ఆకాశంపై అతనికి వ్యతిరేక గాలులు వీచును, ఆపై అల్లాహ్ తాలా అభీష్టము మేరకు ప్రజల హృదయాలు కఠినముగా మారును. అప్పుడు వెంటనే ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం చెందుతూ దేవుని సన్నిధిలో మోకరిల్లుచూ అభయమును కోరుకున్నచో లోలోననే మరల కనికరం పుట్టుకొచ్చును. ప్రజల హృదయాలలో అతని పట్ల ప్రేమాభిమానపు భీజం వేయబడుననే విషయం ఎవరికి తెలియదు. మొత్తానికి ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపంలు వ్యర్థం కానటు వంటి ఔషదాలు. (మల్ఫూజాత్ ).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ నుండి నీ విజ్ఞానం మేరకు శ్రేష్టతను కోరుకుం టున్నాను. నీ శక్తి సామార్థ్యముల నుండి బలాన్ని కోరుకుంటున్నాను. నీ గొప్ప గొప్ప అనుగ్రహాలను నుండి అనుగ్రహాన్ని కోరుకుం టున్నాను. నీవు శక్తిమంతుడవు, నేను బలహీ నుడను. నీవు సర్వజ్ఞుడవు, నేను అజ్ఞానిని. గోప్యమైన విషయాలను కూడ నీవు ఎరుగు దువు. ఓ నా అల్లాహ్! ఒకవేళ నేను , చేపట్టిన ఈ పని నా కొరకు, నాధర్మమునకు, నా ఉపాదికి, నా వృత్తికి లాభదాయకమైనచో (లేదా ఈ సమయంలోగాని, భవిష్యత్తులో గాని ప్రయోజ నకరమైనచో) నీవే ఆ పనిని విజయవంతము చేయుము, నా కొరకు సులువుగా చేయుము, ఆ పనిలో నాకు శుభములను కల్గించుము, ఒకవేళ ఆ పని నాకు గాని, నా ధర్మమునకు గాని, నా ఉ పాదికి గాని, నా వృత్తి రీత్యా నష్టమును కల్గించున దైనచో (నేడు లేదా భవిష్యత్తులో నష్టాన్ని కల్గించునదైనచో ) దానిని నా నుండి దూరము చేయుము, ఎక్కడైతే నాకు శ్రేయస్సుకరమో అక్కడే నాకు అనుగ్రహించుము, ఆపై నాకు సంతృప్తిని కల్గించుము. కథకుడు ఇలా తెల్పినాడు: హుజూర్ (స) ఇలా తెల్పినారు: దుఆ చేయుచున్నప్పుడు తలపెట్టునట్టి పని పేరును కూడ ఉచ్చరించగలరు. (సహి బుఖారి, సంపుటి 2, కితాబు త్తహజ్జుద్).

## మానవులు విధించే శిక్షలు శరీరాన్ని ప్రభావితం చేస్తాయి కాని మనస్సును చలింపజేయలేవు.....కాని అల్లాహ్ తాలా హృదయాలపై ఆధికృత గలవాడు.

యూనుస్ అధ్యాయానికి చెందిన 55వ సూక్తిని విశ్లేషిస్తూ సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు ఇలా తెల్పుచున్నారు: మానవుని స్వభావం ఎలాంటిదనగా, అది శిక్షను రెండు రకాలుగా ప్రభావితం చేసుకుంటుంది. అనగా శిక్షించడం వలన కొందరు వ్యక్తులు అహంను ప్రదర్శిస్తూ ఎదుర్కొనుటకు ప్రయత్ని స్తుంటారు, మరికొందరు క్రుంగిపోతారు. కాని అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మేము విధించే శిక్షలు అనుమా నస్పదముగా ఉండవు. అది తప్పకుండా తన ప్రభావనం చూపిస్తుంది. మేము విధించే శిక్షలకు ఎంతటి వారలైన తట్టుకోలేక పెడబొబ్బలు పెడుతుంటారు. ఎవరిలో కూడ అహం మిగిలి ఉండదు. అందుకు కారణం ఏమిటనగా, మానవులు విధించే శిక్షలు శరీరాన్ని ప్రభావితం చేస్తాయి కాని మనస్సును చలింపజేయలేవు. కేవలం పిరికి వారు మాత్రమే తమ బలహీన స్వభావం వలన భయభ్రాంతులకు గురవుతుంటారు. కాని అల్లాహ్ తాలా హృదయాలపై ఆధికృత గలవాడు. కావున అతని శిక్షలు కేవలం శరీరాన్నే కాకుండా మనస్సును కూడ చలింపజేస్తుంటాయి. ఈ విధముగా మనస్సును పవిత్రం చేయడం జరుగుతుంది. అందుకే అల్లాహ్ తాలా “మేము విధించే శిక్షలు హృదయాన్ని కూడ చలింప జేయునట్లు ఉంటాయని, అందుకే ఎవరినైతే శిక్షించడం జరుగుతుందో వారు అన్ని రకాల త్యాగాలను సమర్పించుకొని తమను తాము కాపాడుకొనుటకు సిద్ధముగా ఉంటారని” తెలిపాడు. బాహ్యా కారణాలు కూడ దైవశిక్షపట్ల భయభ్రాంతులకు గురి చేయును. దేవుడు ఎల్లప్పుడు సందర్భాను కూలముగానే శిక్షించును. అందువలనే అతని మనస్సు ఆ శిక్షకు ప్రభావిత మవుతుంది. మానవులు విధించే శిక్షలలో తప్పిదాలు ఉంటాయి. కావున వారికి విధించే శిక్ష దౌర్జన్య పూరితమని వారు భావించి నప్పుడు వారి మనస్సులు ఎదురించడానికి సిద్దపడుతాయి.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బార్ బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

కృతజ్ఞత స్థానమిది. ఆంగ్లేయ ప్రభుత్వం దేవుని భక్తులపై దయచూపుతూ ప్లేగ్ వ్యాధి నుండి కాపాడుటకు మరొకసారి టీకాల కార్యక్రమములను చేపట్టినది. దేవుని దాసుల ఉజ్వల భవిష్యత్తు కోసం కొన్ని లక్షల రూపాయలను ఖర్చు చేయుటకు సుముఖతను చూపింది. వాస్తవానికి ఇంత గొప్ప ఘన కార్యమును తలపెట్టిన ఈ ప్రభుత్వంను వివేకవంతులైన ప్రజానికం కృతజ్ఞతతో ఆహ్వానించాలి. టీకాలను గూర్చి చెడు అభిప్రాయమును కల్గినవారంత మూర్ఖులు, తమ ప్రాణానికి స్వయం శత్రువులు. ఎందుకనగా ఎన్నో సార్లు ఎదురైనా అనుభవంతో తెలుపునదేమనగా ఈ ప్రభుత్వం అతి భయంకరమైన వ్యాధులకు చికిత్సలు చేయించడమే గాకుండా ,పలుసార్లు పరిశోధన చేసిన తరువాతయే ఇలాంటి ప్రయోజనము చేకూర్చు చర్యలను ముందస్తు చర్యగా చేపడుతుంది. ఈ మహోత్తమమైన ప్రయోజనమును చేకూర్చడం కోసం ఈ ప్రభుత్వం లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తుంది, ఇప్పటికి చేసింది. ఇది చాలా గొప్ప విషయం. మరియు మానవ ఆలోచనలకు అతీతమైనది. వాస్తవానికి ఈ ప్రభుత్వం చేపట్టిన ఈ సమస్యాత్మక , ఖర్చుతో కూడిన కార్యక్రమము, చూపునట్టి ప్రత్యేక శ్రద్ధవలన దానికి ఎలాంటి ప్రయోజనమేమైనా చేకూరునా? లేదు. కావున ఇలాంటి ప్రభుత్వంను అభినందించాలి. ఈ కార్యక్రమమును అనుమానించునట్టి స్థాయికి దిగజారిన ఈ ప్రజానికం చాలా దురదృష్టవంతులు. నేటి వరకు ఈ ప్రపంచములో ఈ ప్రభుత్వం చేపట్టిన ముందస్తు జాగ్రత చర్యలకై తీసుకున్న ప్రణాళికలలో టీకాలు చేయించాలనే ప్రణాళిక కూడ ఉన్నత మైనదనుటలో ఎలాంటి సందేహం లేదు. ఈ ప్రణాళిక ప్రయోజనాన్ని చేకూర్చిందనే విషయాన్ని ఎవరు తిరస్కరించలేరు. ప్రజా శ్రేయస్సు కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అనుసరిస్తూ, ప్రజల ప్రాణాల పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆవేదనను దూరం చేయవలసిన బాధ్యత ప్రజానికంపై గలదు. కాని మేము ఎంతో వినయముగా ఈ ఉపకార ప్రభుత్వానికి చేయు విన్నపమేనగా!, ఒకవేళ మాకు ఆకాశ అడ్డంకులు లేనిచో ప్రజానికంలో అందరి కన్న ముందు మేమే టీకాలు వేయించుకునే వారము. ఆ ఆకాశ అడ్డంకి ఏమిటనగా, నేటి కాలంలో మానవులందరికి ఒక ఆకాశ కరుణా ప్రపూర్ణ చిహ్నమును చూపించాలని అల్లాహ్ ఆశిస్తున్నాడు. కావున అతడే నన్ను ఉద్దేశించి "నీవు మరియు నీ గృహ నలు గోడల మధ్యలో ఉండు వాడు, సంపూర్ణ విధేయతతో, అనుసరణతో, స్వచ్ఛమైన నిష్టాపరతతో నీకు అంకితమైపోవు వారందరు ప్లేగ్‌వ్యాధి నుండి రక్షించబడుదురు. ఈ చివరి కాలంలో దేవుడు జాతుల మధ్య గల వ్యత్యాసములను బహిర్గతం చేసి తన చిహ్నమును ప్రదర్శించును. కాని సంపూర్ణ విధేయత చూపని వారు మీలోని వారు కారు. వారికోసం నీవు బాధ పడకుము. ఇది దైవాజ్ఞ." అని తెలిపెను. ఈ కారణం చేతనే మాకు, మా గృహ నాలుగు గోడల మధ్య ఉన్నవారికి టీకాలు వేయించుకోవలసిన అవసరం లేదు. ఎందుకనగా నేను ఇప్పుడే ప్రస్తావించినట్లుగా నేటి నుండి చాలా కాలం క్రితమే భూమ్యాకాశములకు అధిపతి, సర్వజ్ఞాని, సకల గోప్యతలను ఎరుగునట్టి ఆ అల్లాహ్ "అన్ని రకాల వ్యతిరేకతలను విడనాడి, పూర్తి స్వచ్ఛత, వినమ్రత, విధేయతలతో బైఅత్ పరంపరలో చేరి, దేవుని ఆదేశాల ముందు, అతని అవతారుని ఎదుట ఎలాంటి గర్వము, అహం, పొగరు, అలసత్వము, స్వార్థము, స్వప్రయోజనమును ప్రదర్శించకుండా కేవలం బోధనలనుసారం ఆచరించుదుననే నిబంధనను పాటిస్తూ నీ ఇంటి నాలుగు గోడల మధ్య ఉన్న వారందరిని ప్లేగ్ వ్యాధి వలన సంభవించు మరణం నుండి కాపాడెదనని" నాపై సువార్తవాణిని అవతరింపజేసెను. మరల అతడు నన్ను ఉద్దేశించి "సాధారణముగా ప్రజలను కుక్కల వలే మరణింప జేయునట్టి, భయభ్రాంతులకు గురి చేయునట్టి భయంకర వినాశనమును సృష్టించునట్టి ప్లేగ్ వ్యాధి ఖాదియాన్‌లో వ్యాపించదు. సహజముగా ఈ జమాఅత్‌లో ఉన్నటువంటి అహ్మదీయులందరు వారు ఎంతమంది ఉన్నను. వ్యతిరేకులకు భిన్నముగా ప్లేగ్ వ్యాధి నుండి సురక్షితముగా ఉండెదరు. కాని తమ వాగ్దానాలపై స్థిరముగాలేని వారు, లేదా అతని విషయంలో మరేదైన అంశం రహస్యముగా నున్నచో, అలాంటి వారిని గూర్చి అల్లాహ్‌కు తెలిసినందున వారిపై ప్లేగ్ వ్యాధి తన ప్రభావంను చూపవచ్చును" అని తెలిపెను. నిష్పత్తిదృష్ట్యా, భిన్నపుదృష్ట్యా ఈ జమాఅత్‌కే దేవుని సహాయ సహకారములు గలవని, తన ప్రత్యేక కరుణతో సాటి లేని విధముగా అతడు వారిని రక్షించినాడనే విషయాన్ని చివరికి వివేకవంతులు ఆశ్చర్యముతో అంగీకరించెదరు. అంతేగాకా తన ప్రత్యేక కరుణ ద్వారా వారిని కాపాడు విధానానికి మరెక్కడ ఉదాహరణ లభించదు. ఈ విషయమును తెలుసుకున్న కొందరు మూర్ఖులకు మతి పోవును, మరి కొందరు నవ్వుకొందురు, మరి కొందరు నన్ను పిచ్చివానిగా చూసేదరు. ఎలాంటి టీకాలు వేయించుకోకున్నా కూడ తన కరుణతో వారిని కాపాడే ఇలాంటి దేవుడు నిజానికి ఉన్నాడా? అని మరి కొందరు ఆశ్చర్యపోవుదురు. వారందరికి నేనిచ్చు సమాధానమేమనగా, నిస్సందేహముగా ఇలాంటి దేవుడు ఒకడు ఉన్నాడు. ఒకవేళ అతడు అట్టి స్వభావంను కల్గి లేకున్నచో అతనిని విశ్వసించువారు జీవిస్తూనే మరణించెదరు. అతడు విచిత్ర దేవుడు. అతని పవిత్ర శక్తులన్ని కూడ విచిత్రతను కల్గి ఉన్నవి. ఒకవైపు అజ్ఞాన వ్యతిరేకులను తమ మిత్రులపై కుక్కల వలే ఎగదోయును, మరోవైపు వారికి సేవలు చేయుమని దైవ దూతలను ఆదేశించును. ఈ విధముగానే అతడు ఎప్పుడైనా ప్రపంచీకులపై ఇలా ఆగ్రహించినచో, అతని ఉక్రోషం దౌర్జన్యులపై పడినచో అతని కన్నులు అతని ప్రియమైన వారిని రక్షించుకొనును. ఒకవేళ అలా జరుగనిచో సత్యవంతుల ప్రపంచం చిన్నా భిన్నమైపోయేది. ఆపై వారిని ఎవరు కూడ గుర్తించక పోయేవారు. అతనికి అనేక శక్తులు గలవు. కాని నమ్మకానికి అనుగుణముగా అతడు తన శక్తులను ప్రజలపై ప్రదర్శించును. ఎవరికైతే నమ్మకము, అభిమానము, అతని సమ్మేళన భాగ్యం లభించునో , మనోవాంచల నుండి పూర్తిగా పరిశుద్ధులైనచో వారి కోసమే అద్భుత శక్తులు ప్రదర్శింపబడును. దేవుడు తలచుకున్నది చేయును. కాని ఎవరైతే దేవుని కొరకు తమను తాము మార్చుకుందురో వారికే తన మహత్యములను చూపించాలని సంకల్పించును. నేటి కాలములో అతని పట్ల అవగాహన కల్గిన వారు, అతని మహత్యములపై నమ్మకమును పెంచుకొనువారు చాలా తక్కువ మంది గలరు. ఒక విధముగా చూసినచో ఆ సర్వోన్నతుడైన దైవంపై విశ్వాసం లేని వారే అధికముగా గలరు. అతని పిలుపును ప్రతి ఒక్కటి ఆలకించును. అతనికి సాధ్యముకాని పని అంటూ ఏదియు లేదు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ప్లేగ్ వ్యాధి వంటి అంటువాధ్యులకు వైద్యం చేయించుకోవడం పాపము కాదు. ఎందుకనగా హదీస్‌లో ఒక కథనము ఇలా గలదు. అల్లాహ్ తాలా చికిత్స లేని ఏ జబ్బును పుట్టించలేదు. కాని అతడు ఏ నిదర్శనమును ఈ నేల మీద స్పష్టముగా మా కొరకు ప్రదర్శించాలని అనుకున్నాడో అట్టి అల్లాహ్ నిదర్శనమును మేము టీకాలు వేయించుకొని సంశయంలో పడవేయుటను పాపముగా భావించెదను. అందుకే నేను అతని నిజమైన, సత్యమైన వాగ్దానమును అగౌరవ పర్చుతూ టీకాలు వేయించుకోవాలని భావించడం లేదు. ఒకవేళ నేను అలా చేసినచో నా ఈ తప్పు క్షమించరాని దవుతుంది. పైగా అల్లాహ్ నాతో చేసిన వాగ్దానమునే నేను విశ్వాసించని వాడినవుతాను. ఒకవేళ ఇదే జరిగినచో, నా ఈ నాలుగు గోడల మధ్యలో ఉన్నవారందరిని కాపాడుతానని అల్లాహ్ తాలా నాతో చేసిన వాగ్దానంనకు గాకుండా ఈ టీకాలను వెలుగులోకి తెచ్చిన వైద్యులకే నేను కృతజ్ఞతలు చెప్పిన వాడినవుతాను.

నేను ఎంతో ముందుచూపుతో మీకు తెలుపునదేమనగా, సర్వశక్తి వంతుడైన అల్లాహ్ వాగ్దానములు సత్యమైనవి. రాబోవు రోజులు కూడ వచ్చినట్లుగానే నాకు గోచరిస్తున్నవి. ఏ విధముగానైన ప్రజలను ఈ ప్లేగ్ వ్యాధి నుండి కాపాడాలని మన ఆంగ్లేయ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే విషయం కూడ నాకు అర్థమైనది. రాబోవు కాలంలో కూడ ఇలాంటి ప్లేగ్ వ్యాధి నుండి ఒకవేళ ప్రజలను కాపాడుటకు ఈ టీకాలకు బదులుగా మరేవైన అధునాతనమైన మందులు వెలుగులోకి వచ్చినచో వాటిని కూడ ఈ ప్రభుత్వం సంతోషముగా ఆహ్వానిస్తుంది. కావున అల్లాహ్ తాలా నాకు తెల్పిన విధానం కూడ ఈ క్రమానికి చెందినట్లే అవుతుంది కాని ప్రభుత్వ విధానలకు భిన్నమైనట్లు కాదు. నేటికి ఇరవై సంవత్సరాల క్రితమే ఈ భయంకరమైన ప్లేగ్ వ్యాధిని గూర్చి నా రచనలో భాగమైన "బరాహీనే అహ్మదియ్యలో" భవిష్యవాణి రూపంలో పొందు పర్చబడింది. ఈ జమాఅత్ కొరకు అనేక శుభములు కలుగునను వాగ్దానము కూడ అందులో గలదు. ఇందుకోసం "బరాహీనే అహ్మదియ్యలోని" 518, 519 పుటలను చూడవచ్చును. ఇదియే గాకుండా అల్లాహ్ తాలా ముందు అతని అవతారుని ముందు ఎలాంటి గర్వమును ప్రదర్శించకుండా నా నాలుగు గోడల మధ్య ఉన్నటువంటి స్వచ్ఛమైన జనులను ఈ ప్లేగ్ వ్యాధి నుండి రక్షించెదనని ఎంతో బలముగా అల్లాహ్ తాలా నాకు భవిష్యవాణి రూపంలో తెలిపెను. నిష్పత్తి దృష్ట్యా, భిన్నపుదృష్ట్యా ఈ జమాఅత్‌పై అతని ప్రత్యేక అనుగ్రహములు అధికముగా ఉండును. ఒకవేళ ఎవరైన తమ బలహీన విశ్వాసం వలన, లేదా మరేదైన చేయరాని పని చేసినచో లేదా అతని మరణం నిర్ణయించి ఉన్నచో లేదా అల్లాహ్ తాలా దృష్టిలో ఉన్నటువంటి మరేదైన ఇతర కారణముల వలన పొరపాటున ఈ జమాఅత్ సభ్యులలో ఒకరిద్దరు ప్లేగ్ వ్యాధికి గురై మరణించినచో ఇలాంటి ఒకటి రెండు మరణాలు ప్లేగ్ వ్యాధి మరణాల పరిధిలోకి రావు. ఎందుకనగా పోటీలో అధిక శాతంను మాత్రమే చూడడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం కూడ టీకాలు వేయించుకోని వారికంటే టీకాలు వేయించుకున్న వారు తక్కువ సంఖ్యలో మరణిస్తారని స్వయముగా అధ్యాయనం చేసి చెబుతుంది. కావున ఏ విధముగానైతే ఒకటి రెండు మరణాలు టీకా ప్రాధాన్యతను తగ్గించలేవో అదే విధముగా ఈ సంకేతములో కూడ ఇతర ప్రాంతాల కన్న ఖాదియాన్‌లో నామమాత్రముగా ప్లేగ్ వ్యాధికి బాధితులైనను, లేదా ఈ జమాఅత్ సభ్యులలో ఎవరైన ఒకరిద్దరు మృతి చెందినను అట్టి మరణాల వలన ఈ సంకేతపు విలువకూడ ఏ మాత్రం తగ్గదు. అల్లాహ్ తాలా పవిత్ర వాక్కుల నుండి వెలువడిన ఈ పదాలను నిబంధనలను అనుసరించి భవిష్యవాణి రూపంలో పొందుపర్చడం జరిగింది. (కిస్తియే నూహ్)

# జుమా ప్రసంగము

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గపు శుభవార్తను అందించిన అనుచరులలో హజ్రత్ ఉమర్ రజి కూడ ఉన్నారు.

“అల్లాహ్‌తాలా ఎల్లప్పుడు సంకేతాలతో పని చేస్తుంటాడు. స్వభావరీత్య, ప్రత్యేకతల దృష్ట్యా, సామర్థ్యముల దృష్ట్యా ఒకరి పేరును మరొకరికి కేటాయి స్తాడు. ఇబ్రాహీం మనస్థత్వం కల్గియున్నవారు అల్లాహ్ దృష్టిలో ఇబ్రాహీంగా గుర్తించబడుతారు. ఫారూఖ్ మనస్థత్వాన్ని కల్గియున్నవారు అల్లాహ్ దృష్టిలో ఉమర్ ఫారూఖ్‌గా గుర్తించబడుతారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన కొన్ని దైవవాణులు హజ్రత్ ఉమర్ రజి అభిప్రాయంనకు అనుకూలముగా ఉన్నాయని కూడ చెప్పుకోవడం జరుగుతుంది. లేదా ఆయా దైవవాణులకు అనుగుణముగా హజ్రత్ ఉమర్ రజి అభిప్రాయాలు ఉండేవి.

అనుచరులలో హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు స్థాయి ఏ మేరకు ఉండేదో మీకు తెలుసా?. ఎంత గొప్పగా అనగా కొన్ని కొన్ని సందర్భాలలో వారి అభిప్రాయాలకు అనుగుణముగా పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులు అవతరించేవి. షైతాన్ ఉమర్ నీడను చూసి కూడ భయపడుతుంది అని హదీస్‌లలో వారిని గూర్చి గలదు.

అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యుడు లేడు, నేను అల్లాహ్ సందేశహరుడిని నేను సాక్ష్యమిస్తున్నాను. ఎవరైతే ఎలాంటి అనుమానం లేకుండా ఈ రెండు సాక్ష్యాలతో దేవున్ని కలుస్తారో వారిని స్వర్గంలో ప్రవేశించ కుండా ఎవరు అడ్డుకోలేరు. ఇది ముస్లింకు చెందిన కథనము.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెలిపారు: ఈ ప్రపంచంతో నాకేం పని. ఎండాకాలంలో ప్రయాణం చేస్తున్న ఒక బాటసారి మిట్టమధ్యాహ్నపు వేడి నుండి సేదతీర్చుకొనుటకు కొంత సమయం ఒక చెట్టు క్రింద కూర్చొని తిరిగి తన ప్రయాణంను సాగించు వ్యక్తిని పోలి ఉన్నాను.

మృతులు డాక్టర్ తాసీర్ ముజ్‌తబా గారు. వీరు ఫజలే ఉమర్ ఆసుపత్రిలో డాక్టర్‌గా సేవలందిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం 70 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. అల్లాహ్ తాలా వారి పిల్లలకు కూడ అట్టి సత్కార్యములను అలవర్చుకునే భాగ్యమును ప్రసాదించుగాకా!. వారు కూడ తమ తల్లికి సేవచేయు హక్కును చెల్లించు భాగ్యమును పొందుదురు గాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 29 అక్టోబర్ 2021, ( 29 ఇఖా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.

صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గపు శుభవార్తను అందించిన అనుచరులలో హజ్రత్ ఉమర్ రజి కూడ ఉన్నారు. హజ్రత్ అబూ మూసా రజి ఇలా ఉల్లేఖించారు: మదీనాకు చెందిన తోటలలోని ఒక తోటలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు నేను కూడ ఉన్నాను. అంతలోనే ఒక వ్యక్తి వచ్చి తోట తలుపులు తెరువమని కోరినాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తలుపులు తెరిచి వచ్చేవారికి స్వర్గపు శుభవార్తను అందించుము అని నాతో అన్నారు. నేను తెలుపులు తెరిచి చూడగ ఎదురుగా హజ్రత్ అబూబకర్ రజి ఉన్నారు. నేను వారికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభవార్తను అందించాను. అందుకు వారు అల్ హంద్‌లిల్లాహ్ అని పలికారు. ఆ తరువాత మరొక వ్యక్తి వచ్చి తలుపులు తెరువమని కోరినాడు. అందుకు దై వ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తలుపులు తెరిచి వచ్చేవ్యక్తికి స్వర్గపు శుభవార్తను అందించుము అని నాతో అన్నారు. నేను తెలుపులు తెరిచి చూడగా ఎదురుగా హజ్రత్ ఉమర్ రజి ఉన్నారు. నేను వారికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభవార్తను అందించాను. అందుకు వారు కూడ అల్ హంద్‌లిల్లాహ్ అని పలికారు. ఆ తరువాత మరొక వ్యక్తి తలుపులు తెరువమని కోరినాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తలుపులు తెరిచి, వచ్చేవారికి ఒక ఆపద ఎదురైన తరువాత స్వర్గము లభించుననే శుభవార్తను అందించుము అని నాతో అన్నారు. నేను తలుపులు తెరిచి చూడగాఎదురుగా హజ్రత్ ఉస్మాన్ రజి ఉన్నారు. నేను వారికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి శు భవార్తను అందించాను అందుకు వారు అల్ హంద్‌లిల్లాహ్ అని పలికారు. ఆ తరువాత వారు ఆ ఆపద నుండి బయట పడుటకు అల్లాహ్‌నే సహాయ సహకారములు యాచించెదము అని కూడ అన్నారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబ్ ఉమర్ బిన్ ఖత్తాబ్ హదీస్ 3693).

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అబూబకర్ రజి, ఉమర్ రజి, ఉ స్మాన్ రజి స్వర్గంలోకి ప్రవేశిస్తారు. ఈ పది మంది స్వర్గంలోకి ప్రవేశిస్తారని హుజూర్ (స) తెలిపారు. మిగిలిన వారు అలీ రజి, తల్హా రజి, జుబైర్ రజి , అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, సఅద్ బిన్ అబీ వఖాస్ రజి, సయీద్ బిన్ జుబైద్ రజి, అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి స్వర్గంలోకి ప్రవేశిస్తారు.

(సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్ బాబ్ మనాఖిబ్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ హదీస్ 3747).

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు: ఒకసారి మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఉన్నాము. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మాకు ఒక విషయాన్ని వినిపించారు: నేను నిద్రలో ఒక కలను చూశాను. నేను స్వర్గములో ఉన్నాను. ఒక మహిళ ఒక పెద్ద భవనం వద్ద వజూ చేసుకుంటున్నది. ఈ భవనం ఎవరిది? అని నేను ఆ మహిళను అడుగగా, ఆ మహిళ ఈ భవనం హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహ్ అన్‌హ్ గారిది అని సమాధానం ఇచ్చింది. అంతలోనే నాకు ఉమర్ పౌరుషం గుర్తుకువచ్చింది. వెటనే అక్కడి నుండి తిరిగి వచ్చాను. హజ్రత్ ఉమర్ రజి అక్కడే కూర్చొని ఉన్నారు. ఈ విషయాన్ని విని హజ్రత్ ఉమర్ రజి ఏడుస్తూ ఓ రసూలుల్లాహ్ ! నేను మీ పట్ల పౌరుషంగా వ్యవహరిస్తానా?అని అడిగారు. (సహి బుఖారిచ కితాబుల్ బదఉల్ ఖల్ఖ్ బాబ్ మాజాఅ ఫి సిఫతిల్ జన్నతి వ అన్నహా మఖ్‌లూఖ హదీస్ 3242). మీరు ఎందుకు తిరిగి వచ్చారు?, శుభములను అనుగ్రహించవచ్చును కదా!.

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఇల్లియీన్ వారిలో నుండి ఒక వ్యక్తి స్వర్గంలో ఉన్నవారిని తొంగిచూస్తాడు. స్వర్గంలో ఉన్నందున వారి ముఖములు మెరుస్తుంటాయి. హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉ మర్ రజి కూడ ఆ స్వర్గంలోనే ఉంటారు. వారు ఎంతమంచి వారో?.

(సునన్ అబూ దావూద్, కితాబుల్ హరూఫ్ వ ఖిరఅత్ హదీస్ 3987).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం “ మీ వద్దకు స్వర్గవాసులకు చెందిన వారిలో నుండి ఒక వ్యక్తి వస్తున్నాడు” అని తెలిపారు. చూడగా హజ్రత్

అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు వచ్చారు. మరల హుజూర్ (స) మీ వద్దకు స్వర్గవాసులకు చెందిన వారిలో నుండి ఒక వ్యక్తి వస్తున్నాడు" అని తెలిపారు. మరల చూడగా హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు వచ్చారు. (సునన్ తిర్మిజి కితాబుల్ మనాకిబ్ బాబ్ అఖ్బార అన్ ఇత్‌లాఅ రజుల్ మిన్ అహ్‌లుల్ జన్నత్ ఫ తలిఅ ఉమర్ హదీస్ 3694).

అదే విధముగా మరొక కథనము ఈ విధముగా గలదు: హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను గూర్చి ఈ విధముగా తెలిపారు. ఈ అబూబకర్ రజి మరియు ఉమర్ రజిలు స్వర్గపువాసులలో ప్రారంభ మరియు చివరి వారందరిలో ప్రవక్తలు సందేశహరులకు కాకుండా మిగిలిన పెద్ద వయస్సు వారికి నాయకులుగా కొనసాగుతారు. (సునన్ తిర్మిజి కితాబుల్ మనాకిబ్ బాబ్ ఇఖ్తదా వఅబ్బల్లజీన మిన్ బఅది హదీస్ 3664)

మరల హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా తెలిపారు: ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి స్వర్గపు వాసులందరికి దీపంలాంటివారు. (హులియతుల్ ఔలియా ఇమాం అస్ఫాని సంపుటి 6, పుట 309, కథనము 8950 మక్తబతుల్ ఈమాన్ అల్ మన్సూర్ 2007).

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు స్థాయిని గూర్చి తెల్పుకొన్ని కథనాలు గలవు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు:. హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్ రజి ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకవేళ నా తరువాత ఎవరైన ప్రవక్తగా అవతరించదలచినచో ఉమర్ బిన్ ఖత్తాబ్ తప్పకుండా ప్రవక్తగా అవతరించేవారు. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్ బాబ్ లౌ కాన లబీ బాఅది లకాన ఉమర్ ... హదీస్ 3686) అనగా వెంటనే ప్రవక్తుత్వం లభించడం అని అర్థం. నిజానికి చూసినచో అవతరించబోవు మసీహ్ మరియు మహ్దీ కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా దేవుని ప్రవక్త అనే బిరుదునిచ్చారు. (సహి ముస్లిం, కితాబుల్ ఫితన్ బాబ్ జికర్ దజ్జాల్, వ సిఫత్ వ మాఅ హదీస్ 7373).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజిను ముహద్దిస్ అని పిలిచారు. ఈ విషయమును గూర్చి హజ్రత్ ఆయిషా రజి ఈ విధముగా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: నిశ్చయముగా గత సమాజీకులలో ముహద్దిస్ లు ఉండేవారు. ఒకవేళ నా సమాజంలో ఎవరైన ముహద్దిస్‌లైనచో ఉమర్ బిన్ ఖత్తాబ్ కావచ్చును. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్ బాబ్ ఖద్ కాన యకూన ఫిల్ ఉమమి ముహదీసూన్ ... హదీస్ 3693).

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: మీ కంటే పూర్వం గతించిన సమాజంలలో ముహద్దిస్‌లు ఉండేవారు. ఒకవేళ నా సమాజంలో కూడ ఎవరైన ముహద్దిస్ లైనచో ఉమర్ రజి ముహద్దిస్ అవుతారు. ముహద్దిస్ అనగా, ఎవరికైతే అత్యధికముగా దైవవాణులు, దైవస్వప్నాలు కనిపిస్తుంటాయో వారిని ముహద్దిస్‌లు అంటారు. మరల ఇలా అన్నారు. మీ కంటే పూర్వము బనీ ఇస్రాయీల్‌లు ఉండేవారు. వారిలో అనేక మందితో అల్లాహ్‌తాలా సంభాషించేవాడు. నిజానికి వారు ప్రవక్తలు కారు. ఒకవేళ నా సమాజంలో కూడ ఎవరైన అలా ఉన్నచో వారు ఉమర్ రజి అవుతారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాఖిబ్ ఉమర్ బిన్ ఖత్తాబ్ హదీస్ 3689).

హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "అల్లాహ్‌తాలా ఎల్లప్పుడు సంకేతాలతో పని చేస్తుంటాడు. స్వభావరీత్య, ప్రత్యేకతల దృష్ట్యా, సామర్థ్యముల దృష్ట్యా ఒకరి పేరును మరొకరికి కేటాయి స్తాడు. ఇబ్రాహీం మనస్థత్వం కల్గియున్నవారు అల్లాహ్ దృష్టిలో ఇబ్రాహీంగా గుర్తించబడుతారు. ఫారూఖ్ మనస్థత్వాన్ని కల్గియున్నవారు అల్లాహ్ దృష్టిలో ఉమర్ ఫారూఖ్‌గా గుర్తించబడుతారు. ఒకవేళ నా సమాజంలో ఎవరైన ముహద్దిస్‌గా నిలబడినచో, అల్లాహ్‌తాలా అతనితో సంభాషణల పరం పరను కొనసాగించినచో వారు ఉమర్ రజినిలబడుతారు అనే హదీస్‌ను మీరు చదవ లేదా?.

అంతమాత్రమున దీని అర్థం ముహద్దిసియ్యత్ హజ్రత్ ఉమర్ రజిపైనే ముగిసిపోయిందనే అర్థం వస్తుందా?. అలా ఎన్నడు కాదు. ఈ హదీస్ భావం ఏమిటనగా, ఏ వ్యక్తి ఆధ్యాత్మిక పరిస్థితి హజ్రత్ ఉమర్ రజి ఆధ్యాత్మిక పరిస్థితికి అనుకూలముగా ఉంటుందో వారు అవసర సమయాలలో ముహద్దిస్‌లు అవుతారు. మరల ఇలా తెలిపారు. ఈ క్రమంలోనే ఈ భవదీయుడికి కూడ ఈ విధముగా దైవవాణి అవతరించినది. ఫీక మాద్దతూ ఫారూఖియ్యత్ " (ఫతహ్ ఇస్లాం, రుహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 11 అనుబంధం)

పూర్తి దైవవాణి ఈ విధముగా ఉన్నది. "అంత ముహద్దసుల్లాహి ఫీ& మాద్దతున్ ఫారేఖియ్యతున్ అనగా నీవు దేవుని వైపు నుండి ముహద్దిస్‌వు. నీలో ఫారూఖీ తత్వం గలదు. " (తజ్‌కిరా, పుట 82, ఎడిషన్ 4).

నేను గతంలోకూడ కొన్ని జుమా ప్రసంగాలలోని ఒక జుమా ప్రసంగంలో ఈ విధముగా తెల్పినాను. హజ్రత్ ఉమర్ రజి ఖుర్‌ఆన్ కరీంను కాపాడడం కోసం ఖుర్‌ఆన్ కరీంను అధిక ప్రతులలో లిఖింపజేయాలని సలహా ఇచ్చారు. ఈ విషయంను గూర్చి ఇక్కడ కూడ ప్రస్తావన గలదు. హజ్రత్ అబూబకర్ రజి కాలంలో యమామ యుద్ధంలో 70 మంది ఖుర్‌ఆన్ కంఠస్థం చేసిన అనుచరులు అమరులైనారు. ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి అన్సారి ఇలా ఉల్లేఖించారు: యమామలో అనుచరులు అమరులై నప్పుడు హజ్రత్ అబూబకర్ రజి నన్ను పిలిపించారు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి కూడ వారి వద్దనే ఉన్నారు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. ఉమర్ రజి నావద్దకు వచ్చి ఇలా అన్నారు. యమామలో అనుచరులు అమరులైనారు. కావున ఇలాంటి యుద్ధాలలో ఖారీలు ఇలాగే అమరులైనచో పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు వృధా అయిపోతాయి. కావున నా అభిప్రాయ మేమనగా, మీరు ఖుర్‌ఆన్ కరీంను ఒకచోట ఏకం చేయండి అని సలహా ఇచ్చారు. అనగా హజ్రత్ ఉమర్ రజి అన్నారు. నా అభిప్రాయమేమనగా ఖుర్‌ఆన్‌ను జమా చేయండి. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఉమర్ రజితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేయని పనిని నేను ఏ విధముగా చేయగలను అని అన్నారు. అందుకు హజ్రత్ ఉమర్ రజ ఇలా అన్నారు. దేవుని ప్రమాణం మీరు ఈ పనిని చేసినచో చాలా బాగుంటుంది. మరల హజ్రత్ అబూబకర్ ఇలా అన్నారు. ఉమర్ రజి పదే పదే నాకు అదే సలహా ఇచ్చేవారు. చివరికి అల్లాహ్ తాలా కూడ నా మనస్సులో ఆ ఆలోచన సబబుగానే ఉన్నట్లుగా కల్పించాడు. కావున ఉమర్ రజి అభిప్రాయం సరైనదిగా భావించాను. అనగా ఖుర్‌ఆన్ ప్రతులను తయారు చేయించాలి. ఆ తరువాత జైద్ బిన్ సాబిత్ రజి ఆ ప్రక్రియకు బాధ్యత వహించారు.

(సహి బుఖారి, కితాబుల్ తఫ్సీర్, హదీస్ 4679).

పవిత్ర ఖుర్‌ఆన్‌ను కంఠస్థం చేయించుటకు హజ్రత్ ఉమర్ రజి చేసిన ప్రయత్నంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. " అబూ ఉబైదహ్ రజి ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్ అనుచరులలో ఈ క్రింది అనుచరులు ఖుర్‌ఆన్ కరీంను కంఠస్థం చేశారు. అబూబకర్ రజి, ఉమర్ రజి, ఉస్మాన్ రజి, అలీరజి, తల్హా రజి, సఅద్ రజి, ఇబ్నే మసూవూద్ రజి, హుజైఫా రజి, సాలిం రజి, అబూ హురైరహ్ రజి, అబ్దుల్లాహ్ బిన్ సాఇబ్ రజి, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి, ఉబైదుల్లాహ్ బిన్ అబ్బాస్ రజిలు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 20, పుట 429).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన కొన్ని దైవవాణులు హజ్రత్ ఉమర్ రజి అభిప్రాయంనకు అనుకూలముగా ఉన్నాయని కూడ చెప్పుకోవడం జరుగుతుంది. లేదా ఆయా దైవవాణులకు అనుగుణముగా హజ్రత్ ఉమర్ రజి అభిప్రాయాలు ఉండేవి. సిహాసిత్తా కథనాలను పరిశీలించినచో హజ్రత్ ఉమర్ రజి అభిప్రాయానికి అనుగుణముగా 3 దైవవాణులు అవతరించినట్లు గలదు. కాని మనం ఆ సిహాసిత్తా కథనాలన్నింటిని ఒకచోట ఏకం చేసి చూసినచో ఈ అంశంపై 7 కథనాలు మనకు లభిస్తాయి. సహీ బుఖారిలో హజ్రత్ ఉమర్ రజి స్వయముగా తెల్పిన ఒక కథనము గలదు. హజ్రత్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. మూడు అంశాలలో నా అభిప్రాయాలకు అనుగుణముగా నా అల్లాహ్ తన ఆకాంక్షను వెల్లడించాడు.

అవి ఈ విధముగా గలవు. ఒకసారి నేను ఓ రసూలుల్లాహ్ ! మనం ఇబ్రాహీం స్థానంను కూడ నమాజ్ ప్రాంతంగా మలుచుకున్నచో (బాగుంటుంది కదా) అని అన్నాను. ఇలా తెలపగానే వత్తఖిజు మిన్ మ్మఖామి ఇబ్రాహీమ ముసల్ల అనే సూక్తి అవతరించినది. అదే విధముగా ముసుగుకు చెందిన ఆంశం కూడ. నా అభిప్రాయం మేరకు ముసుగును గూర్చిన ఆదేశాలు అవతరించాయి. నేను ఇలా అన్నాను. ఓ రసూలుల్లాహ్! మీరు (స) మీ సతీమణులను ముసుగు ధరించమని ఆదేశించండి. ఎందుకనగా ప్రజలు వారిని గూర్చి మంచిచెడులు మాట్లాడుతుంటారు. అందుకు అల్లాహ్ తాలా ముసుగును గూర్చిన ఆదేశాలను అవతరింపజేశాడు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సతీమణులు ఏదో ఒక కారణం వలన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అలిగినారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి హుజూర్ (స) సతీమణులతో వారిలో హజ్రత్ ఉమర్ రజి కుమార్తే కూడ ఉన్నారు. ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మీకు విడాకులు ఇచ్చినచో వారి సంరక్షకుడైన అల్లాహ్ వారి కొరకు మీ కంటే ఎంతో ఉత్తమమైన వారిని అనుగ్రహిస్తాడు అని అన్నాను. అప్పుడు అసా రబ్బుహు ఇన్ తల్లఖకున్న అన్ యుబ్దిలహూ అజ్వాజన్ ఖైరన్ మిన్కున్ అనగా ఒకవేళ వారు మీకు విడాకులు ఇచ్చినచో వారి సంరక్షకుడు మీకు బదులుగా మీ కంటే ఉత్తములను సతీమణులుగా అనుగ్రహించును అనే సూక్తి అవతరించినది. (సహి బుఖారి, కితాబుస్వలాత్ బాబ్ మా జాఅ ఫిల్ ఖిబ్లతు..... హదీస్ 402)

సహి ముస్లింలో ఒక కథనము ఈ విధముగా గలదు: హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. మూడు సందర్భాలలో నా అల్లాహ్ నాకు సహకరించాడు. ఇబ్రాహీం స్థానంను గూర్చి, ముసుగుధరించు విషయంను గూర్చి, బదర్ ఖైదీల విషయంలో. (సహి ముస్లిం కితాబుల్ ఫజాయిల్ అస్హాబతు బాబ్మిన్ ఫజాయిలుల్ ఉమర్ హదీస్ 6206)

కాని బదర్ ఖైదీలను గూర్చిన కథనము సరైనది కాదు. ఈ ఆంశంపై హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి చాలా చర్చించారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు కొన్ని అధారాల ద్వారా పేర్కొన్నారు. గత పూర్వపు ఉలమాలు, పండితులు కూడ పేర్కొన్నారు. పైగా నిరూపించారు కూడ. బదర్ ఖైదీలను శిక్షించు కథనము సరైనది కాదు. ఇందుకు గల కారణాన్ని కూడ నేను జుమా ప్రసంగంలో తెలిపాను.

సహి ముస్లింలో హజ్రత్ ఉమర్ రజి దాంబికుల జనాజ నమాజ్ను చదివించకూడదని వ్యక్త పర్చిన అభిప్రాయం మేరకు కూడ ఖుర్ఆన్ సూక్తి అవతరించినట్లు పేర్కొనబడింది. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా తెలిపారు. అబ్దుల్లాహ్ బిన్ ఉబైబిన్ సులూల్ మృతి చెందినప్పుడు అతని కుమారుడు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హుజూర్ (స) మీరు మీ చొక్కాను అనుగ్రహించినచో దానిని నా తండ్రికి శవ వస్త్రముగా వాడుకుంటాను అని విన్నవించుకున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చొక్కాను అతనికి అనుగ్రహించాడు. మరల అతడు హుజూర్ (స)తో మీరు జనాజ నమాజ్ చదువించండి అని కోరుకున్నాడు. అందుకు హుజూర్ (స) అతని జనాజ నమాజ్ను చదివించడానికి బయలు దేరినారు. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి నిలబడి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చొక్కాను పట్టుకొని ఓ రసూలుల్లాహ్! మీరు అతని జనాజ నమాజ్ను చదివిస్తారా?. నిజానికి చూసినచో అల్లాహ్ తాలా అతని జనాజ నమాజ్ను చదివించకూడదని చెప్పాడు కదా! అని అన్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " అల్లాహ్ తాలా నాకు అనుమతిని ఇచ్చాడు. అనగా ఇస్తఘ్ఫిర్లహుం అవ్ లా తస్తఘ్ఫిర్లహుం అనగా నీవు అతని కోసం ఇస్తఘ్ఫార్ చేసిన, చేయకున్న అని అన్నాడు. ఒకవేళ మీరు అతని కోసం 70 ఇస్తఘ్ఫార్లు చేసిన కూడ అనగా, అందుకు హుజూర్ (స)70 సార్ల కంటే ఎక్కువ ఇస్తఘ్ఫార్లు చేస్తాను అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి అతడు దాంబికుడు. అయినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని జనాజ నమాజ్ను చదివించారు. అప్పుడు అల్లాహ్ తాలా వలా తుసల్లి అలా అహ్దిన్ మిన్హుం మాత అబదన్ అనగా నీవు వారిలో నుండి అనగా దాంబికులలో నుండి ఎవరైన మృతి చెందినచో అట్టి మృతుడి జనాజ నమాజ్ను చదివించకుము. మరెప్పుడుకూడ వారి సమాధి వద్ద నిలబడి వారికోసం దుఆలు చేయకుము. (సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిల్ అస్సహాబ బాబ్ మిన్ ఫజాయిలుల్ ఉమర్ హదీస్ సంఖ్య 6207).

మధ్యపాన నిషేదం విషయంలో కూడ హజ్రత్ ఉమర్ రజి అభిప్రాయానికి అనుగుణముగా దైవవాణి అవతరించినట్లు సునన్ తిర్మిజిలో గలదు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఓ అల్లాహ్! మధ్యపానం విషయంలో మాకు సంతృప్తికరమైన ఆదేశాన్ని ఇవ్వుము అని దుఆ చేశారు. అప్పుడు బఖరహ్ అధ్యాయానికి చెందిన యస్అలూనక అనిల్ ఖమ్రి వల్ మైసిరి అనే సూక్తి అవతరించినది. వారు నిన్ను మధ్యపానం, జూదంను గూర్చి ప్రశ్నిస్తారు. నీవు వారికి ఇలా సమాధానం ఇవ్వుము. ఆ రెండు పెద్ద పాపములు. ప్రజలకు కొద్ది మేరకు లాభము కూడ గలదు. కాని ఆ రెండింటి వలన సంభవించు ప్రయోజనం కంటే నష్టమే అధికముగా ఉండును. ఈ సూక్తి అవతరించినప్పుడు హజ్రత్ ఉమర్ రజికు ఆ సూక్తిని చదివి వినిపించడం జరిగింది. ఈ సూక్తిని విన్న తరువాత హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: ఓ అల్లాహ్ ! నీవు మాకు మధ్యపాన విషయంలో స్పష్టమైన ఆదేశాన్ని ఇవ్వుము అని దుఆ చేశారు. అప్పుడు అన్నిసా అధ్యాయానికి చెందిన లా తక్రబు స్వలాత వఅన్తుం సుకారా అనే సూక్తి అవతరించినది. అనగా ఓ విశ్వాసులారా! మీరు మత్తులో ఉన్నప్పుడు , అజ్ఞాన స్థితిలో ఉన్నప్పుడు నమాజ్ను సల్పకుము. మీరు ఏమి చదువుచున్నారో అది మీకు అర్థమయ్యే స్థితికి చేరుకున్న తరువాతనే నమాజ్ను చదువుము. ఉమర్రజి మరల వచ్చారు. వారికి ఈ సూక్తిని చదివి వినిపించారు. అందుకు మరల వారు ఓ అల్లాహ్! మధ్యపాన విషయంలో మాకు స్పష్టమైన ఆదేశాలను అనుగ్రహించుము అని దుఆ చేశారు. అప్పుడు మాఇదహ్ అధ్యాయానికి చెందిన ఇన్నమా యురీదు షైతాన్ అన్ యూఖిఅ బైనకుల్ అదావత వల్ బఘ్జాఅ ఫిల్ ఖమ్రి వల్ మైసిరి వయసుద్దకుం అన్ జిక్రిల్లాహివ అనిస్సలాతి ఫహల్ అన్తుం మున్తహూన్ అనే సూక్తి అవతరించినది. అనగా షైతాన్ కోరునదేమనగా, మధ్యపానం, జూదం వంటి ద్వారా మీ మధ్యలో శత్రుత్వమును,ఈర్ష్యను పుట్టించుటకు ప్రయత్నించును. పైగా మిమ్ములను దైవ నామ స్మరణనుండి, నమాజ్ల నుండి దూరముగా ఉంచుటకు ప్రయత్నించును. కావున మీరు వాటి నుండి దూరముగా ఉండలేరా?. ఉమర్ రజి మరల వచ్చారు. అప్పుడు వారికి ఈ సూక్తిని చదివి వినిపించినప్పుడు వారు ఆం మేము వాటికి దూరముగా ఉన్నాము, దూరముగా ఉన్నాము అని సమాధానం ఇచ్చారు. (సునన్ తిర్మిజి కితాబు తఫ్సీరుల్ ఖుర్ఆన్, బాబ్ వ మిన్ సూరతుల్ మాఇదహ్తు, హదీస్ సంఖ్య 3049).

సిహాసిత్తలో పేర్కొనబడిన అనుకూల ఘట్టాలే గాకుండా ఇంకా చాలా ఉన్నాయి అనే విషయాన్ని జీవిత గాథలు రచించువారు కూడ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే అల్లామా సుయూతి గారు 20 వరకు అనుకూల ఘట్టాలు ఉన్నాయని పేర్కొన్నారు. (తారీఖుల్ ఖులఫాఅ పుట 98, దారుల్ కుతుబుల్ అరబి బెహ్రూత్ 1999).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: " అనుచరులలో హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు స్థాయి ఏ మేరకు ఉండేదో మీకు తెలుసా?. ఎంత గొప్పగా అనగా కొన్ని కొన్ని సందర్భాలలో వారి అభిప్రాయాలకు అనుగుణముగా పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు అవతరించేవి. షైతాన్ ఉమర్ నీడను చూసి కూడ భయపడుతుంది అని హదీస్లలో వారిని గూర్చి గలదు. మరొక హదీస్లో ఒకవేళ నా తరువాత ఎవరైన ప్రవక్తగా అవతరించదలచినచో ఉమర్ అవతరించునని తెల్పినట్లుగా, మూడవ హదీస్లో మొదటి సమాజంలో ముహద్దిస్లు ఉండేవారు. నా సమాజంలో ఎవరైన ముహద్దిస్ ఉండదలచినచో ఉమర్ ముహద్దిస్గా నిలబడును అని తెల్పినట్లుగా గలదు." (ఇజాలే అవ్హాం, రుహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 219).

హజ్రత్ ఉమర్ రజియుద్ధాలలో సలహాలు ఇచ్చేవారు. ఆ సలహాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వీకరించేవారు. ఈ విషయాన్ని గూర్చి తెల్పుకొన్ని కథనాలు ఈ విధముగా గలవు. హజ్రత్ అబూహురైరహ్ రజి లేదా హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా ఉల్లేఖించారు. ఎవరు

చెప్పారో ఉల్లేకుడు మర్చిపోయాడు. మొత్తానికి వారు ఇలా తెలిపారు: తబూక్ యుద్ధం రోజున ప్రజలు చాలా తీవ్రమైన ఆకలి దప్పికలకు గురైనారు. అందుకు కొందరు వ్యక్తులు వచ్చి ఓ రసూలుల్లాహ్ ! ఒకవేళ మీరు అనుమతించినచో మాకు మంచినీళ్ళు తెచ్చిపెట్టునటి ఒంటెను కోసి వండిస్తాము, దాని క్రొవ్వును ఇతర అవసరాలకు ఉపయోగించుదాము అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) అనుమతినిచ్చారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ముందుకు వచ్చి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ మీరు అలా అనుమతించినచో మనకు ప్రయాణ ఒంటెలు తగ్గిపోతాయి అని అభ్యంతరాన్ని తెలిపారు. ఆపై ప్రజల వద్ద మిగిలిన తినుబండారలను ఒకచోట ఏకం చేయమని ఆదేశించండి. ఎవరి వద్దనైన ఎలాంటి అన్నపానియాలు ఉన్నా కూడ వాటిని తీసుకొని రమ్మనండి. ఆపై వాటిలో శుభము కలగడం కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా అందులో వృద్ధి కల్గించకుండా ఉండడు. అని సలహా ఇచ్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇది చాలా మంచి ఆలోచన అని ప్రశంసించారు. కథకుడు ఇలా అన్నాడు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక తోలు భోజన వస్త్రాన్ని తెప్పించి దానిని క్రింద పరిచారు. ఆపై అనుచరుల వద్ద ఉన్న తినుబండారాలను తెప్పించారు. వారి వద్ద ఉన్నటు వంటి అన్నపానియాలను తెప్పించారు. మరల కథకుడు ఇలా తెలిపాడు: కొందరు ఒక పిడికెడు మక్కజొొక్కలు తీసుకవచ్చారు. కొందరు పిడికెడు ఖర్జూర ఫలములను తీసుకవచ్చారు, కొందరు రొట్టె ముక్కలను తీసుకవచ్చారు. మొత్తానికి ఆ భోజన వస్త్రంపై కొంత భోజన సామాగ్రి ఏకమైనది. మరల కథకుడు ఇలా తెలిపాడు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ భోజన వంటకాలపై శుభము మరియు సంవృద్ధి కల్గుటకు దుఆలు చేశారు. ఆపై మీ మీ పాత్రలోకి ఆ భోజనాన్ని తీసుకొండి అని ఆదేశించారు. అలా అనుచరులు తమ తమ పాత్రలలోకి ఆ భోజన సామాగ్రిని తీసుకున్నారు. మొత్తానికి సైన్యంలో ఉన్న ప్రతి ఒక్కరికి వారి వారికి సరిపడు భోజనం లభించినది. అందరు తృప్తిగా భుజించారు. ఆ తరువాత కూడ కొంత భోజనం మిగిలిపోయింది. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యుడు లేడు, నేను అల్లాహ్ సందేశహరుడిని నేను సాక్ష్యమిస్తున్నాను. ఎవరైతే ఎలాంటి అనుమానం లేకుండా ఈ రెండు సాక్ష్యాలతో దేవున్ని కలుస్తారో వారిని స్వర్గంలో ప్రవేశించ కుండా ఎవరు అడ్డుకోలేరు. ఇది ముస్లింకు చెందిన కథనము.

(సహీ ముస్లిం కితాబుల్ ఈమాన్, బాబ్ అద్దలీల్ అల లన్ మిన్ మాత అలత్తౌహీది... హదీస్ 139).

బుఖారిలో ఈ కథనము ఈ విధముగా పొందుపర్చబడింది. యజీద్ బిన్ ఉబైదహ్ రజి హజ్రత్ సల్మా బిన్ అకూవ రజియల్లాహ్ తాలా అన్హు తో ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు: ఒక ప్రయాణంలో ప్రజలకు ఆహారం తక్కువపడింది. వారి వద్ద ఏమియు లేకుండెను. వారు తమ ఒంటెలను కోసుకొనుటకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుమతిని అడిగారు. అందుకు హుజూర్ (స) వారికి అనుమతిని కూడ ఇచ్చారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి వారిని కలిసారు. వారు ఉమర్ రజి లభించిన అనుమతిని గూర్చి చెప్పారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి మీ ఒంటెలన్నింటిని మీరు కోసుకొని తిన్నచో మీరుఎలా తిరుగు ప్రయాణం చేస్తారు? అని అడిగారు. అలా అడిగిన తరువాత హజ్రత్ ఉమర్ రజి నేరుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్ ! వారు వారి ఒంటెలను కోసుకొని తిన్న తరువాత వారి మరల ఏమి తింటారు? అని అవేదనను వ్యక్త పరిచారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: తమ వద్ద ఉన్నటువంటి మిగిలిపోయిన తినుబండారాలను తీసుకరమ్మని ప్రజలలో చాటింపు వేయుము. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేశారు. ఫలితముగా ఆ భోజనంలో సంవృద్ధి లభించినది.ఆ తరువాత గిన్నేలను తెప్పించారు. అనుచరులు తమ తమ గిన్నేల నిండ భోజనాన్ని వేసుకున్నారు. అలా అందరు సంతృప్తిగా భుజించారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యుడు లేడు, నేను అల్లాహ్ సందేశహరుడను అని సాక్ష్యమిస్తున్నాను.

(సహీ బుఖారి, కితాబుల్ జిహాద్ వస్సిర్ బాబ్ హమలుజాది ఫిల్ ఘజ్వతి హదీస్ 2982).

అజాన్ ప్రారంభంను గూర్చి హజ్రత్ఉమర్ రజి ఒక స్వప్నాన్ని కూడ చూశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా యొక్క దైవవాణి అనుచరులపై కూడ అవతరించేది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అబ్దుల్లాహ్ బిన్ జైద్ అనే ఒక అనుచరుడు ఉండే వారు. అల్లాహ్ తాలా వారికి దైవవాణి ద్వారా అజాన్ ఇవ్వడంను నేర్పించాడు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ దైవవాణిని ఆధారం చేసుకొని ముసల్మానులలో అజాన్ ఇచ్చు విధానాన్ని ప్రారంభించారు. తరువాత పవిత్ర ఖుర్ఆన్ దైవవాణి కూడ ఆ విషయాన్ని బలపర్చింది. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా నాకు కూడ ఆ అజాన్ విధానాన్నే నేర్పించాడు. కాని మరెవరైన అనుచరులు ఈ విధానంను గూర్చి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేసినచో బాగుంటుంది అని 20 రోజుల వరకు నేను మౌనంగానే ఉండిపోయాను. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఒక దేవదూత వచ్చి నాకు అజాన్ విధానాన్ని నేర్పించాడు. ఆ సమయంలో నేను పూర్తిగా నిద్రలోకి వెళ్ళలేదు. ఈ విషయాన్ని హజ్రత్ ఉమర్ రజి తెల్పుచున్నారు. కొంత మేల్కొనియే ఉన్నాను. (మస్అలయే వహీ వ నబువ్వత్ కే ముతఅల్లిఖ్ ఇస్లామీ నజరియా, అన్వారుల్ ఉలూమ్ 23, పుట 282).

సునన్ తిర్మిజీకి చెందిన ఒక కథనములో ఈ విధముగా గలదు: అందులోని విషయాన్ని కూడ నేను గతంలోనే వినిపించాను. కాని ఇక్కడ కూడ ప్రస్తావించెదను. ఈ కథనము చివరిలో ఉన్నటు పదాలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో హజ్రత్ ఉమర్ రజి స్వప్నానికి ఎంత విలువ ఉండేది అనే విషయాన్ని తెల్పుతాయి. ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెలిపారు. మేము ఉదయం వేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాము. నేను హుజూర్ (స)కు ఒక స్వప్నాన్ని వినిపించాను. అందుకు హుజూర్ (స) నిశ్చయముగా ఈ స్వప్నము సత్యమైనది అని అన్నారు. ఆపై నీవు బిలాల్తో వెళ్ళుము. నిశ్చయము అతని గొంతు, స్వరం రెండు మీకన్న పెద్దవి. మీకు నేర్పించిన పదాలను అతనికి నేర్పిస్తూ ఉండుము. అతడు ఆ పదాలను అజాన్ రూపంలో ఇచ్చును అని తెలిపారు. మరల అబ్దుల్లాహ్ బిన్ జైద్ ఇలా తెలిపారు: నమాజ్ కోసం హజ్రత్ బిలాల్ రజి ఇచ్చిన అజాన్ను విని హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి త్వరత్వరగా వచ్చారు. ఓ రసూలుల్లాహ్ (స) ! మిమ్ములను సత్యంతో అవతరింపజేసిన దేవుని ప్రమాణం! నిశ్చయముగా అజాన్లో పలికిన పదాలనే ఒకరు పలుకుతున్నట్లుగా నేను ఒక కలను చూశాను. కథకుడు ఇలా తెలిపాడు: అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: సకల లోకాల సంరక్షకుడికే సకల సంకీర్తనలు, బలపర్చుటకు ఈ వాక్యము చాలును. ( సునన్ తిర్మిజి, కితాబుస్సలాత్, బాబ్ మా జాఅ ఫి బదఅల్ అజాన్ హదీస్ 189) అనగా ఇక మరోక ఆధారము లభించినది అని అర్థం.

హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎంతగా గౌరవించేవారో, మర్యాదనిచ్చేవారో, వారి దృష్టిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థానము ఏమిటొ? తెలియజేయు కథనాలు గలవు. ఈ ఆంశంలో హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ఒక ప్రయాణం చేశారు. హజ్రత్ ఉమర్ రజి మరియు ఇబ్నే ఉమర్లు వడివడిగా నడుచునట్టి తమ ఒంటెపై ప్రయాణం చేస్తున్నారు. ఆ క్రమంలోనే ఒకచోట వీరి ఒంటె హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెకన్న ముందు నడవసాగింది. అప్పుడు ఉమర్ రజి తన కుమారుడితో ఇలా అన్నారు. అబ్దుల్లాహ్! దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందు ఎవరు కూడ ముందుకు వెళ్ళకూడదు. నీ ప్రయాణ ఒంటే హుజూర్ (స) ఒంటె కన్న ముందుకు వెళ్ళకూడదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజితో మీ ఒంటెను నాకు అమ్మివేయండి అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇది మీదే అని సమాధానం ఇచ్చారు. ఆం హజ్రత్

సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఒంటెను కొనుగోలుచేశారు. ఆ తరువాత ఇలా అన్నారు: అబ్దుల్లాహ్! ఇక మీదట కూడ ఈ ఒంటే నీకే చెందుతుంది. ఇకపై నుండి నీకు నచ్చిన విధముగా దీనిని ఉపయోగించుకోవచ్చును అని అన్నారు. (సహి బుఖారి, కితాబుల్ హిబబాబ్ మన్ అహ్దిహదియతున్ హదీస్ 2610).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: మిట్టమధ్యాహ్నం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విచ్చేసారు. జొహర్ నమాజ్ చదివిన తరువాత మొంబర్‌పై నిలబడ్డారు. ఆ తరువాత నిర్ణయిత ఘడియను గూర్చి ప్రస్తావించారు. ఆ ఘడియలో చాలా పెద్ద పెద్ద సంఘటణలు సంభవించును. మరల ఇలా అన్నారు. ఎవరైన ఏ విషయమునైన అడుగదలచినచో అడగండి. ఇక్కడ నిలబడినంత వరకే మీరు అడిగిన దానికి నేను సమాధానం ఇస్తాను. ఆ విషయాన్ని విన్న అనుచరులు బాగా ఏడ్చినారు. నన్ను అడుగండి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పదే పదే గుర్తుచేస్తూనే ఉన్నారు. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ హుజైఫా సహిమి నిలబడి నా తండ్రి ఎవరు? అని అడిగాడు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హుజైఫా అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత మరల నన్ను అడగండి, నన్ను అడగండి అని పదే పదే గుర్తుచేశారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి మోకాళ్ళపై నిలబడి రజీనా బిల్లాహి రబ్బన్ వ బిల్ ఇస్లామి దీనన్, వబి ముహమ్మదిన్ నబియ్యన్ అల్లాహ్‌యే మా దేవుడని, ఇస్లాం మా ధర్మమని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ప్రవక్త అని మేము విశ్వసించాము అని తెలిపారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనంగా ఉండి పోయారు. మరల ఇలా తెలిపారు. ఇప్పుడే ఈ గోడ ఉన్నంత వైశాల్యములో నా ముందు స్వర్గాన్ని ,నరకాన్ని ప్రదర్శించడం జరిగింది. నేను అంతటి మంచి చెడులను ఎన్నడు చూడలేదు. (సహి బుఖారి, కితాబుల్ మవాఖీతు అస్సలాతు. . హదీస్ 540).

బుఖారికి చెందిన మరొక కథనములో ఈ విధముగా కూడ ప్రస్తావించ బడింది. హజ్రత్ అబూమూసా రజిఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కొన్ని విషయాలను గూర్చి అడగడం జరిగింది. కాని హుజూర్ (స) వాటిని అయిష్టపడ్డారు. అధికముగా ప్రశ్నించడం వలన ఒక స్థాయిలో హుజూర్ (స)కు కోపం కూడ వచ్చింది. అందువలన హుజూర్ (స) ఇలా ప్రసంగించారు. మీరు దేనిని గూర్చి తెలుసుకోవాలనుకుంటున్నారో నన్ను అడిగి తెలుసుకోండి. అప్పుడు ఒక వ్యక్తి నిలబడి నా తండ్రి ఎవరు ? అని అడిగాడు. అందుకు హుజూర్ (స) హుజైఫా రజి అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత మరొకరు లేచి నిలబడ్డారు. అతడు కూడ ఓ రసూలుల్లాహ్ ! నా తండ్రి ఎవరు? అని అడిగాడు. అందుకు హుజూర్ (స) షైయిబా నుండి స్వతంత్రమును పొందిన సాలిం నీ తండ్రి అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి హుజూర్ (స) ముఖములో కనిపిస్తున్న అయిష్టతను చూసి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మేము వైభవోపేతుడైన అల్లాహ్ సన్నిధిలోకి మా తప్పిదాలతో మోకరిల్లుతాము అని అన్నారు. (సహి బుఖారి, కితాబుల్ ఇల్మ్ బాబుల్ ఘజబ్ ఫి మౌజుఅతు... 92)

మరల బుఖారికి చెందిన మరొక కథనము ఈ విధముగా గలదు: ఈ కథనాన్ని జహరి ఉల్లేఖించారు: వారు ఇలా తెలిపారు. అన్ బిన్ మాలిక్ రజి నాతో ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వస్తున్న తరుణంలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హుజైఫా రజి బయట నిలబడి ఉన్నారు. హుజూర్ (స)ను చూసి, ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నా తండ్రి ఎవరు? అని అడుగగా, అందుకు హుజూర్ (స) నీ తండ్రి పేరు హుజైఫా అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత అనేక సార్లు నన్ను అడుగండి అని హుజూర్ (స) తెలియపరిచారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి మోకాళ్ళపై కూర్చొని అల్లాహ్ మా సంరక్షకుడు, ఇస్లాం మా ధర్మముగా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ప్రవక్తగా మేము సంతృప్తిగా ఉన్నాము అని విన్నవించుకున్నారు. అప్పుడు హుజూర్ (స) మౌనంగా ఉండిపోయారు.

(సహి బుఖారి, కితాబుల్ ఇల్మ్, బాబ్ మిన్ బర్క అలీ రకబతి ఇందల్ ఇమాము వ ముహదసు , హదీస్ 93)

హజ్రత్ అబూ ఖతాదహ్ అన్సారి రజియల్లాహ్ తాలా అన్హు ఈ విధముగా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తమ ఉపవాసములను గూర్చి అడుగగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అయిష్టతను చూపినట్లు కథకుడు తెలిపాడు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అల్లాహ్‌యే మా ఆరాధ్యుడిగా, ఇస్లాం మా ధర్మముగా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ప్రవక్తగా, మా బైతును స్వచ్ఛమైన బైతుగా మేము సంతృప్తిగా ఉన్నాము అని తెలిపారు. (సహి ముస్లిం, కితాబు స్సియామ్, బాబ్ ఇస్తజాబు సియాము సలాసతు అయ్యాము మిన్ కుల్లి షహరి వ సౌము యైమ అరఫతు... హదీస్ 2747).

సహి బుఖారిలో మరొక కథనము గలదు. హజ్రత్ ఉమర్ రజి ఒకసారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చారు. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వరండాలో ఉన్నారు. నేను వారి వద్దకు వెళ్ళి చూడగా, హుజూర్ (స) ఒక చాపపై పడుకొని ఉన్నారు. చాపపై ఎలాంటి చాదరు లేదు. అందువలన వారి ప్రక్క భాగంలో చాప గుర్తులు పడ్డాయి. ఖర్జూరపు ఆకులతో తయారు చేసిన దిండును ఆసర చేసుకొని పడుకున్నారు. నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటిని క్షుణ్ణముగా పరిశీలించి చూడగా దేవుని ప్రమాణం! నాకు కేవలం ఒక మూడు తోలు పట్టాలు తప్పమరేమి కనిపించలేదు. నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నాను. హుజూర్ (స) మీ సమాజానికైన సంపత్తిని అనుగ్రహించాలని మీరు అల్లాహ్ తాలాతో దుఆ చేయండి. ఎందుకనగా ఫారిస్ మరియు రోమన్ సామ్రాజ్యాలకు ఎంతో సంపదను అనుగ్రహించాడు. వారు అల్లాహ్‌ను ఆరాధించకున్నను వారికి ప్రపంచ సరిసంపదలన్నియు లభించాయి. కాని మీరు మాత్రం కేవలం ఒక దిండును ఆసర చేసుకొని కూర్చున్నారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం " ఖత్తాబ్ కుమారుడా! ఇప్పటికి నీవు శంకిస్తూనే ఉన్నావా?. వారికి కావలసిన వస్తువులన్నింటిని ఈ ప్రపంచంలోనే త్వరగా ఇవ్వబడ్డాయి అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ మరల ఇలా తెలిపారు: అందుకు నేను ఓ రసూలుల్లాహ్! నా మన్ననల కోసం దుఆ చేయండి అని అభ్యర్థించాను. (సహి బుఖారి, కితాబుల్ మజాలిమ్ బాబుల్ ఘురఫతు వల్ ఉల్‌యతుల్ మష్‌రఫతు వఘైర మష్‌రఫతు... హదీస్ 2468).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: ఒకసారి హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు హుజూర్ (స) ఇంటికి వెళ్ళారు. ఇంట్లో చూడగా ఏ వస్తువులు కనిపించడం లేవు. హుజూర్ (స) కేవలం ఒక చాపపై పడుకొని ఉన్నారు. చాప గుర్తులు శరీరానికి అంటుకొని ఉన్నాయి. ఆ స్థితిని చూసి ఉమర్ రజికు ఏడుపు వచ్చింది. హుజూర్ (స) ఓ ఉమర్! నీవు ఎందుకు ఏడుస్తున్నావు? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి మీ బాధలను చూసి నాకు ఏడుపు వస్తుంది. అవిశ్వాసులైన ఫారిస్ మరియు రోమన్ రాజులు ఎన్నో భోగభాగ్యాలను అనుభవిస్తున్నారు. కాని మీరు బాధలను అనుభవిస్తున్నారు. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెలిపారు: ఈ ప్రపంచంతో నాకేం పని. ఎండాకాలంలో ప్రయాణం చేస్తున్న ఒక బాటసారి మిట్టమధ్యాహ్నపు వేడి నుండి సేదతీర్చుకొనుటకు కొంత సమయం ఒక చెట్టు క్రింద కూర్చొని తిరిగి తన ప్రయాణంను సాగించు వ్యక్తిని పోలి ఉన్నాను. " (చశ్మయే మఅరుఫత్ రుహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 299-300)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజితో దుఆను గూర్చిచెప్పిన ఒక విషయం కూడ కథనములో గలదు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: నేను ఉమ్రా చేయడం కోసం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుమతిని కోరగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అందుకు అనుమతినిచ్చారు. ఆపై ఇలా అన్నారు. లా తన్‌సనా యా ఉఖయ్య మిన్ దుఆఇక ఓ నా సోదరుడా! నీ దుఆల సమయంలో నన్ను మర్చిపోకుము. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు: ఇది ఎంతగొప్ప వాక్యమనగా ఒకవేళ ఈ వాక్యమునకు బదులుగా నాకు ప్రపంచమంతయు లభించినా కూడ నాకు అంత సంతోషం దక్కేది కాదు. మరొక కథనములో ఈ పదాలు

ఈ విధముగా ఉన్నాయి. అష్రిక్‌నా యా ఉఖయ్య ఫ దుఆయిక ఓ నా సోదరుడా! నీ దుఆలలో మమ్ము కూడ గుర్తుంచుకొనుము. (సునన్ అబూ దావూద్, కితాబుల్ విత్‌ర్, బాబ్ ద్దుఆ హదీస్ 1498).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ ఉమర్ రజికు ఏ స్థాయి మేరకు అభిమానం ఉన్నదో తెలియజేయు మరొక కథనము కూడ గలదు: గతంలో కూడ ఈ విషయాన్ని ప్రస్తావించాను. ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా ఈ విధముగా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన విషయం తెలియగానే హజ్రత్ ఉమర్ రజి లేచి నిలబడ్డారు. ఆపై ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందలేదు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెల్పుచున్నారు. హజ్రత్‌ఉమర్ రజి ఉద్వేగానికిలోనై అల్లాహ్ వారిని తప్పకుండా లేపును అని ప్రసంగిస్తున్నారు. దేవుని ప్రమాణం! నా మనస్సులో కూడ ఆ ఆలోచనలే కదలాడ సాగాయి. అనగా శత్రువుల కాళ్ళ చేతులను నరికివేయడానికి అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మరల ప్రాణాలతో లేపును. కాని అంతలోనే హజ్రత్ అబూబకర్ రజి వచ్చారు. వారు ఆలే ఇమ్రాన్‌కు చెందిన 145వ సూక్తిని పఠించారు. ఆపై వాస్తవాన్ని గ్రహించుము అని హజ్రత్ ఉమర్ రజికు తెలియపరిచారు. అంతటితో హజ్రత్ ఉమర్ రజి మౌనాన్ని దాల్చినారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ ఖౌలున్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం కుంత ముత్తఖిజ ఖలీల హదీస్ 3667-3668).

ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత అనుచరులందరు కూడ గత ప్రవక్తలందరు మృతి చెందారు అనే ఆంశాన్ని నిర్ధారించడం కోసమే ఏకమైయ్యారు. అందుకు గల కారణమేమనగా, హుజూర్ (స) మృతి చెందిన తరువాత హజ్రత్ ఉమర్ రజి హుజూర్ (స) ఇంకా ప్రాణాలతోనే ఉన్నారని, మరల వస్తారని భావించసాగారు. ఈ అభిప్రాయంపై వారికి ఎంతగా నమ్మకం ఉండేదనగా, ఎవరైన తమ అభిప్రాయానికి భిన్నముగా ఆలోచనలను వ్యక్తపర్చినచో వారి తలను నరికివేయడానికి కూడ సిద్ధముగా ఉన్నారు. కాని అంతలోనే హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి విచ్చేసారు. ఆ తరువాత వారు రజి అనుచరులందరి ముందు వమా ముహమ్మదున్ ఇల్లా రసూలు ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహిర్రుసులు అనే సూక్తిని పఠించారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఆ సూక్తిని వినడంతోనే నా కాళ్ళు చేతులు వణికిపోసాగాయి. ఆందోళన కారణంగా నేను నేలపై పడిపోయాను. ఇతర అనుచరులందరు ఇలా తెలిపారు: ఆ రోజే ఆ సూక్తి అవతరించినదా? అనట్లుగా మాకు తోచింది. కావున మేము ఆ రోజు మొత్తం ఆ సూక్తిని పఠిస్తూ అటు ఇటు తిరుగాము. ఒకవేళ ఏ ప్రవక్త అయినా ఆ సమయానికి ప్రాణాలతో ఉన్నచో గత ప్రవక్తలందరు మృతి చెందారు కావున ఈ ప్రవక్త కూడ మృతి చెందారు అనే భావాన్ని ఆపాదించడం సరికాకుండా పోయేది. హజ్రత్ ఉమర్ రజి అప్పుడే ఎందుకు మోసం చేస్తున్నారు? హజ్రత్ మసీహ్ నేటికి సజీవంగా ఆకాశంపైనే ఉన్నారు కదా? వారు ప్రాణాలతో ఉన్నప్పుడు మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎందుకు ప్రాణాలతో ఉండరరు? అని అడిగేవారు కాదా?. కాని అనుచరులందరు మౌనంగా ఉండిపోయారు. తద్వారా తెలియునదేమనగా అనుచరులుకూడ హజ్రత్ మసీహ్ మృతి చెందారనే నమ్మకాన్ని కల్గియున్నారని అర్థమవుతుంది. (తోహఫ ఉల్ ములూక్, అన్వారుల్ ఉలూమ్ 2, పుట 128).

ఈ ఆంశాన్ని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు: “ హజ్రత్ ఉమర్‌రజి ఏ విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించేవారు అనే విషయాన్ని చూసినచో హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజరే అస్వద్ వైపు ముఖమును త్రిప్పారు. ఆపై తమ పెదాలతో దానిని ముద్దాడుతూ చాలా సమయం వరకు ఏడ్చారు. ఆ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుకకు తిరిగి చూడగా హజ్రత్ ఉమర్ రజి కూడ ఏడుస్తూ కనిపించారు. ఆదృశ్యాన్ని చూసి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ ఉమర్ ! ఇది కన్నీరు కార్చునట్టి ప్రాంతము అని అన్నారు. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ మనాసిక్ బాబ్ ఇస్తలాము హజర్ హదీస్ 2945).

ఆబిస్ హజ్రత్ ఉమర్ రజితో ఈ విధముగా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజి హజరే అస్వద్ వద్దకు వచ్చారు. దానిని ముద్దాడారు. ఆపై ఇలా అన్నారు. నీవు ఒక రాయివని, నీవు ఎలాంటి లాభాన్ని గాన్ని, నష్టాన్ని గాన్ని చేకూర్చలేవనే విషయం నాకు తెలుసు. ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిన్ను ముద్దాడుచుండగా నేను చూడనిచో నేను కూడ నిన్ను ముద్దాడేవాడిని కాను. (సహి బుఖారి, కితాబుల్ హజ్ బాబ్ మా జికర్ ఫిల్ హజరే అస్వద్ హదీస్ 1597).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పుచున్నారు: “ హజ్రత్ ఉమర్ రజి ఒకసారి ఖాన కాబా చుట్టు ప్రదక్షణలు చేస్తు, హజరే అస్వద్ ముందు నుండి వెళ్ళుచున్నారు. వారు రజి తమ చేతి కర్రను ఆ హజరే అస్వద్‌కు అంటిపెట్టి ఇలా అన్నారు. నీవు ఒక రాయివి, నీకు ఎలాంటి శక్తులు, మహిమలు లేవని నాకు తెలుసు. కాని నేను దేవుని ఆదేశాన్ని పాటిస్తూ నిన్ను ముద్దాడు చున్నాను. వారిలో ఉన్నటు వంటి ఈ ఏకేశ్వరత్వపు ఉత్సాహమే వారిని ప్రపంచంలో తల ఎత్తుకొని తిరుగే విధముగా చేసింది. వారు దేవుని ఏకత్వానికి పరిపూర్ణ ప్రియులు. దేవుని శక్తులలో ఇతరులను మమేకం చేయడాన్ని వారు ఏ మాత్రం ఇష్టపడేవారు కాదు.” అనగా దేవుని మహత్యములలో “ నిశ్చయముగా వారు హజరే అస్వద్‌ను గౌరవించేవారు. అది కూడ దానిని గౌరవించాలని అల్లాహ్ తాలా ఆదేశించినందుకే గౌరవించేవారు. అంతేగాని అందులో మహిమలు ఉన్నాయని మాత్రం కాదు. ఒకవేళ అల్లాహ్ తాలా అతి చిన్న వస్తువులను ముద్దాలాడని ఆదేశించినచో గౌరవార్ధం ముద్దాడుటకు సిద్ధముగా ఉండాలని గ్రహించారు. ఎందుకనగా మనం దేవుని దాసులం. అంతేగాని ఏ రాయి లేదా భవనపు దాసులము కాదు. కావున వారు రజి గౌరవించేవారు, అంతేగాని దైవ ఏకత్వంను ఏనాడు చులకన కానివ్వలేదు. ఒక స్వచ్ఛమైన విశ్వాసుడి స్థాయి ఇలాగే ఉంటుంది. ఒక స్వచ్ఛమైన విశ్వాసుడు బైతుల్లాహ్‌ను కూడ ప్రపంచంలో ఉన్నటు వంటి ఇతర అనేక భవనాల వలే ఒక భవనంగా భావిస్తుంటాడు. కాని బైతుల్లాహ్‌ను గౌరవిస్తుంటాడు. అదే విధముగా హజరే అస్వద్‌ను ముద్దాడుతాడు. ఎందుకనగా నా దేవుడు ఈ వస్తువులను గౌరవించాలని ఆదేశించాడనే విషయం వారికి తెలియును. కావున ఆ బైతుల్లాహ్‌ను గౌరవిస్తుంటాడు. హజరేఅస్వద్‌ను ముద్దాడుతాడు. అయినా కూడ తాను ఏకేశ్వరుడైన అల్లాహ్ దాసుడను గాని ఏ విగ్రహానికి దాసుడను కాను అనే బలమైన నమ్మకాన్ని కల్గియుంటాడు. ఇదే వాస్తవం. దానిని హజ్రత్ ఉమర్ రజి బహిర్గతపర్చినారు. వారు రజి హజరే అస్వద్‌ను కర్రతో పట్టుకున్నారు. ఆపై ఇలా అన్నారు. నా దృష్టిలో నీకంటూ ఎలాంటి ప్రత్యేకత లేదు. ఈ ప్రపంచంలో కనిపిస్తున్న ఇతర కోట్లాది రాళ్లు రప్పల వలే నీవు కూడ ఒక రాయివే. కాని నా దేవుడు నిన్ను గౌరవించమని ఆదేశించాడు. అందుకే నేను గౌరవిస్తున్నాను. ఇలా పలికిన తరువాత వారు ముందుకు కదిలారు. ఆపై ఆ దాయిని ముద్దాడారు. ”

(తఫ్సీరే కబీర్ సంపుటి 10, పుట 130)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా అడిగారు. ఆ సమయంలో హుజూర్ (స) తాయిఫ్ నుండి తిరిగి వస్తున్న క్రమంలో జిఆరాలో బస చేశారు. ఓ రసూలుల్లాహ్! నేను మూర్ఖత్వపు కాలంలో మస్జిద్ హరామ్‌లో ఒక రోజు ఏతికాఫ్ కూర్చుంటానని మొక్కుకున్నాను. ఈ విషయంలో మీ ఆదేశం ఏమిటి? అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) వెళ్ళుము, ఒకరోజు ఏతికాఫ్‌ను పూర్తి చేయుము అని అనుమతినిచ్చారు. మొత్తానికి ధర్మబద్ధమైన మొక్కులను ఏ కాలంలోనైన పూర్తి చేయుటకు ప్రయత్నించవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా బోధించారు. మరల కథకుడు ఇలా తెలిపాడు. ఒకయుద్ధ సందర్భములో ఖైదీ చేయబడిన ఒక యువతిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవకురాలిగా హజ్రత్ ఉమర్ రజికు ఇచ్చారు. కాని తరువాత రోజులలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖైదీలను విడిచి పెట్టారు. అందుకు

వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమను విడిచిపెట్టారని సంభాషించు కోసాగారు. ఆ మాటలు హజ్రత్ ఉమర్ రజికు వినిపించాయి. కావున విషయం ఏమిటి? అని హజ్రత్ ఉమర్ రజి వారిని అడిగి తెలుసుకున్నారు. అందుకు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైదీలందరిని విడిచిపెట్టిన విషయాన్ని తెలియజేశారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి తన కుమారుడిని పిలిచి ఓ అబ్దుల్లాహ్! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీకు సేవకురాలిగా ఇచ్చిన యువతిని కూడ వదిలి పెట్టుమని ఆదేశించారు. (సహి ముస్లిం, కితాబుల్ ఈమాన్, .. హదీస్ 4294).

హజ్రత్ హుజైఫా రజిను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆంతరంగికుడిగా చెప్పుకుంటారు. తబూక్‌యుద్ధ సమయంలో ఒక ఘటన చోటు చేసుకున్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రయాణ ఒంటెపై నుండి క్రిందికి దిగిన క్రమంలో హుజూర్ (స)పై దైవవాణి అవతరణ ప్రారంభమైనది. కూర్చొని ఉన్నటు వంటి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటే లేచి నిలబడింది. కట్టిన త్రాడును తెంపుకోవడానికి ప్రయత్నించింది. నేను దాని ముక్కుతాడును పట్టుకొని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రక్కకు తీసుకొని వచ్చాను. ఆ తరువాత నేను కూడ ఆ ఒంటె ప్రక్కనే కూర్చొని ఉన్నాను. కొంత సమయం తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లేచి నిలబడ్డారు. అప్పుడు నేను ఆ ఒంటెను హుజూర్ (స)కు అప్పగించాను. ఆ సమయంలో హుజూర్ (స) ఎవరు నీవు? అని అడిగారు. అందుకు నేను హుజైఫాను అని సమాధానం ఇచ్చాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. నేను నీకు ఒక గోప్యమైన విషయాన్ని తెల్పుచున్నాను దానిని నీవు ఎవరికి తెలుపకుము. ఫలాన ఫలాన వ్యక్తుల జనాజ నమాజ్‌ను చదవకూడదని నాకు తెలుపబడింది. ఆపై హుజూర్ (స) దాంబికుల పేర్లను వివరించారు. తరువాత కాలంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. కావున హజ్రత్ ఉమర్ రజి తమ ఖిలాఫత్ కాలంలో ఏ వ్యక్తి అయినా మృతి చెందినచో వారు దాంబికులో కాదో తెలుసుకోవడం కోసం హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ హుజైఫా రజి చేతిని పట్టుకొని మృతిని జనాజ నమాజ్ కోసం రమ్మని కోరేవారు. ఒకవేళ హజ్రత్ హుజైఫా రజి వారి వెంట బయలు దేరినచో హజ్రత్ ఉమర్ రజి ఆ మృతిని జనాజ నమాజ్‌ను చదివించేవారు, ఒకవేళ హజ్రత్ హుజైఫా రజి రాకుండా తమ చేతిని విడిపించుకున్నచో హజ్రత్ ఉమర్ రజి కూడ ఆ మృతిని జనాజ నమాజ్ చదివించకుండా ఉండేవారు. (సీరతుల్ హల్బియా, సంపుటి 3, మొదటి భాగం, పుట 440-441, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2009).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణిని బాహ్యాముగా కూడ హజ్రత్ ఉమర్ రజిను పూర్తి చేసినా విషయాన్ని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: సత్యత, స్వచ్ఛత నిండియున్నటు వంటి హజ్రత్ ఉమర్ రజి తరువాత కాలంలో రెండవ ఖలీఫాగా అనుభూతిని పొందారు. మొత్తానికి చూసినచో ఇలా ప్రతి అనుచరుడు ఏదో ఒక విధముగా పూర్తి గౌరవాన్ని పొందారు. ఖైసర్ మరియుకిస్రాల సంపదలు, రాకుమార్తేలు వారి ఆధీనంలోకి వచ్చాయి. మరల ఇలా లిఖించబడింది. ఒక అనుచరుడు కిస్రా రాజమందిరంలోకి వెళ్ళారు. కిస్రా భటులు వెండి కుర్చీలను పర్చినారు. ఆపై వారి వైభవాన్ని ప్రదర్శించారు. అందుకు ఆ అనుచరుడు (ఆ భటులతో ) మేము ఈ సంపదకు లోబడిపోము. కిస్రా కడియాలు మీ చేతికి తొడిగించబడుతాయి అని మాతో వాగ్దానం చేయబడింది అని చెప్పారు. అందుకు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు ఆ కడియాలను ఆ అనుచరుడికి తొడిగించి ఆ భవిష్యవాణిని పూర్తి చేశారు. (మల్ఫుజాత్ సంపుటి 2, పుట 46).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: బంగారు ఆభరాలను ధరించడం పురుషులకు అనుమతించబడలేదు. అయినా కూడ హజ్రత్ ఉమర్ రజి కిస్రా కడియాలను ఒక అనుచరుడికి తొడిగించారు. అలా తొడిగించుటకు ప్రయత్నిస్తుండగా ఆ అనుచరుడు ధరించుటకు నిరాకరించుచుండెను. అందుకని హజ్రత్ ఉమర్ రజి ఆ అనుచరుడిని "నీ చేతికి కిస్రా కడియాలు ధరించినట్లు కనిపిస్తున్నాయని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు కావున ధరించుము" అని మందలించారు. అదే విధముగా మరొక సందర్భములో కిస్రా కిరీటం మరియు పట్టు వస్త్రాలు యుద్ధ సంపదలో ముసల్మానుల చెంతకు రాగా, హజ్రత్ ఉమర్ రజి వాటిని మరొక అనుచరుడికి తొడిగించుటకు ఆదేశించెను. ఆ అనుచరుడు వాటిని ధరించగానే, హజ్రత్ ఉమర్ రజి ఏడ్చారు, ఆపై ఇలా అన్నారు. కొన్ని రోజుల క్రితం వరకు కిస్రా ఈ వస్త్రాలను మరియు కిరీటాన్ని ధరించి ఈరాన్ సామ్రాజ్యంలో హింసత్మాక పాలనను పాలించాడు. కాని నేడు అతడు అడవులలో తలదాచుకున్నాడు. ప్రపంచ పరిస్థితి ఈ విధముగానే ఉంటుంది. ఇక్కడ హజ్రత్ ఉమర్ రజి అవలంభించిన వ్యవహారము కొంత మందికి బహుశా నచ్చకపోవచ్చును. ఎందుకనగా పట్టు వస్త్రాలను మరియు బంగారమును ధరించడం పురుషులకు తగదు. కాని ఒక సత్యవాక్కును పూర్తి చేయించడం కోసం, ఇతరులకు గుణపాఠంను బోధించడం కోసం హజ్రత్ ఉమర్ రజి కొన్ని నిమిషాల కొరకు బంగారమును, పట్టు వస్త్రాలను ధరింపజేశారు. మొత్తానికి ఇక్కడ గుర్తుంచుకోవలసింది దైవభీతి. దైవభీతిని కల్గింపజేయడం కోసమే ఆదేశాలు జారి చేయబడుతాయి. ఒకవేళ దైవభీతిని పొందడం కోసం కొన్ని సార్లు బాహ్యాముగా ఆరాధనగా భావించబడే కొన్ని వస్తువులను కూడ వదిలివేయడం జరుగుతుంది. అది కూడ పుణ్యకార్యమే అవుతుంది." (ఏక్ సాహెబ్‌కే పాంచ్ సవాలొంకే జవాబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 3, పుట 28).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒక బావిలో నుండి ఒక బకెట్ ద్వారా నీళ్ళను తోడుతున్నట్లుగా నేను ఒక కలను చూశాను. ఆ క్రమంలో హజ్రత్ అబూబకర్ రజి కూడ వచ్చారు. వారు కూడ ఒకటి లేదా రెండు బకెట్లను నీళ్ళను తోడారు. ఆ తరువాత బలహీనత ఆవహించినది. అల్లాహ్ వారి బలహీనతను గోప్యముగా దాచునుగాకా!. వారిని మన్నించును గాకా!. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి వచ్చారు. అప్పటికే ఆ బకెట్ పెద్ద బకెట్‌గా మారిపోయింది. ఎంతో ఆశ్చర్యకరముగా ఎలాంటి బలప్రయోగం లేకుండానే హజ్రత్ ఉమర్ రజి ఆ పనిని పూర్తి చేశారు. వారు ఎంత నీళ్ళను తోడారనగా, అందరికి సరిపడునన్ని నీళ్ళను వారు తోడారు. ప్రజలు ఆ నీటిని తీసుకొని సంతృప్తిగా వారి వారి ఇళ్ళకు చేరుకున్నారు.(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్, అస్‌హాబున్నబి (స) బాబ్ మనాకిబ్ ఉమర్ బిన్ ఖత్తాబ్ .. హదీస్ 3682).

హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా తెలిపారు: ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పుచుండగా నేను విన్నాను: ఒకసారి నేను నిద్రిస్తున్నాను. ఆ స్వప్నంలో నా వద్దకు పాలను తీసుకవచ్చారు. ఆ పాలన్నింటిని నేను త్రాగినాను. ఫలితముగా అవి నా గోర్ల వేళ్ళ ద్వారా బయటికి వస్తున్నట్లుగా అనిపించింది.

ఆ తరువాత నేను ఆ మిగిలిన పాలను హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజికు ఇచ్చాను. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్ ! ఆ కలకు మీరు ఆ అర్థాన్ని తీసుకున్నారు అని అడిగారు. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విజ్ఞానం అని సమాధానం చెప్పారు. (సహి బుఖారి, కితాబుల్

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

ఇల్మ్, బాబ్ ఫజలుల్ ఇల్మ్ హదీస్ 82).

హ॥రజత్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా రజి ఈ హదీస్‌ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: గొప్ప విజ్ఞానం అనగా ఇక్కడ విజ్ఞాన ప్రాధాన్యత అని అర్థం కాదు. విజ్ఞానపు మిగిలిన భాగము. విజ్ఞానపు ప్రాధాన్యతను గూర్చి వేరొక భాగంను ఏర్పాటు చేయడమైనది. ఆం హ॥రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూసిన స్వప్నం మరియు దాని భావంను పైగా ఆ స్వప్నాన్ని బలపర్చునట్టి సంఘటనల ద్వారా నిరూపించబడినదేమనగా, ముసల్మానులకు హ॥రజత్ ఉమర్ రజి ద్వారా లభించినటు వంటి ప్రాపంచిక విజయాలు మరియు వైభవములు ఇవన్నియు ఆం హ॥రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంగారి విజ్ఞానపు భాగంలోని ఒక భాగం. ఈ భాగం హ॥రజత్ ఉమర్ రజికు ఆం హ॥రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా లభించినది. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఆం హ॥రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రాపంచిక మరియు పరలోకాల శ్రేష్టమైన విజ్ఞానపు భండాగారముగా చెప్పుకోవడం జరిగింది. ఇమాం బుఖారి రహ్మ రాజకీయంను విజ్ఞానపు పరిభాషగా లెక్కించి ఇటువైపు సూచించారు. అనగా ఆం హ॥రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణమైన ధర్మమార్గమును తీసుకవచ్చారు. ఆ మార్గము మానవుని ఇరులోకాలపై ఆధిక్యతను చాటునది. ఏ విధముగానైతే మసీహ్ అ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి భవిష్యవాణి చేశారు. " పరిశుద్ధ ఆత్మ వచ్చినప్పుడు సంపూర్ణమైన సత్యతను తీసుకవచ్చును. (యుహన్నా అధ్యాయం 16, సూక్తులు 12-13) హ॥రజత్ ఉమర్ రజి కాలంలో జరిగిన ఘటనలను పరిశీలించి చూసినచో వారు ఆం హ॥రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుగ్రహంతో తాగిన ఆ మిగిలిన పాల వాస్తవం అర్థమవుతుంది. (సహి బుఖారి, సంపుటి 1, పుట 156-157).

హ॥రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ విధముగా తెలిపారు: " ఒకసారి హ॥రజత్ ఉమర్ రజి స్వప్నంలో పాలు త్రాగినట్లు చూశానని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలుపగా, దాని అర్థం విజ్ఞానం అని సమాధానం ఇచ్చారు." (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 23, పుట 467)

హ॥రజత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా ఉల్లేఖించారు: నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను ఈ విషయాన్ని విన్నాను. నేను ఒక కల చూశాను. ప్రజలను నా ముందుకు తీసుకవస్తున్నారు. వారందరు చొక్కాలను తొడుకున్నారు. వారిలో కొందరి చొక్కాలు చాతి వరకు గలవు. మరి కొందరి చొక్కాలు పొట్ట క్రిందికి గలవు. ఆ తరువాత ఉమర్ రజి కూడ నా ముందుకు వచ్చాడు. వారు కూడ చొక్కాను ధరించియున్నారు. కాని ఆ చొక్కా నేలను తాకుచుండెను. అందకు అనుచరులు దీని అర్థం ఏమిటి? అని అడుగగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అది ధర్మము అని సమాధానం ఇచ్చారు. (సహి బుఖారిచ కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబిస, బాబ్ మనాకిబు ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి.. హదీస్ 3691).

ఆం హ॥రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొక సందర్భములో అనేక అనుచరుల విశిష్టతలను గూర్చి తెలియజేస్తూ హ॥రజత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హును గూర్చి ఈ విధముగా తెలిపారు: నా సమాజంలో అందరి కంటే ధార్మిక పటిష్టతను హ॥రజత్ ఉమర్ రజి కల్గియున్నాడు. (సునన్ ఇబ్నే మాజా, కితాబు సున్నత్ బాబ్ ఖబాబ్ హదీస్ 154).

హ॥రజత్ మాలిక్ బిన్ మిఖ్‌వల్ ఇలా ఉల్లేఖించారు. హ॥రజత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: మీ లెక్కలను గూర్చి మిమ్ములను అడుగక ముందే మీరు మీ లెక్కలను సరి చేసుకోండి. ఎందుకనగా ఇది చాలా సులువైనది. లేదా ఇలా తెలిపారు: మీ లెక్కల కోసం చాలా సులువైన మార్గమేమనగా, మిమ్ములను పరిశీలించక ముందే మీ మనస్థత్వాన్ని మీరే పరిశీలించుకోండి. ఆ తరువాత అమితమైన ఆనందం కోసం సిద్ధముగా ఉండండి. యౌమ ఇజిన్ తురజూన లా తఖ్ఫా మిన్‌కుం ఖాఫియతున్ అనగా మీరు ప్రవేశపెట్టబడు రోజున మీరు దాచాలనుకున్న కూడ దాగకుండా ఎన్నో విషయాలు బహిర్గతమవుతాయి. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతుస్సహాబ, సంపుటి 4, పుట 161, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2003)

హ॥రజత్ హసన్ రజి ఒకసారి హ॥రజత్ ఉమర్ రజి ను గూర్చి ప్రస్తావించుతూ ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! నిజానికి చూచుకున్నచో వారు ఆరంభ కాలంలో ఇస్లాంను స్వీకరించకున్నను, అల్లాహ్ మార్గంలో ఇతరుల కంటే ఎక్కువ ఖర్చు చేయువారు కాకున్నను, వారు ప్రపంచం పట్ల మాత్రం చాలా అయిష్టతను కల్గియుండేవారు. అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించు విషయాలలో ఇతరుల కంటే చాలా కఠినముగా పాటించేవారు. అల్లాహ్ తాలా మార్గంలో ఎవరి అవమానాలను కూడ పట్టించుకునేవారు కాదు. (ఇబ్నే ఉబై షోఅబ కితాబుల్ ఫజాయిల్, సంపుటి 11, పుట 120, హదీస్ 32546, ప్రచురణ అర్రషద్‌నా షరూన అర్రియాజ్ 2004).

హ॥రజత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఇలా ఉల్లేఖించారు: అల్లాహ్ ప్రమాణం! హ॥రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఇస్లాంను స్వీకరించుటలో మాకన్న ముందు లేకుండిరి. కాని వారు ఏ విషయంలో గొప్పవారో దానిని మాత్రం నేను గుర్తించాను. వారు మా కన్న ఎక్కువ దైవధ్యానంలో నిమగ్నమై పోయేవారు, ప్రపంచం పట్ల ఏమాత్రం ఇష్టంను చూపేవారు కాదు. (ఇబ్నే ఉబై షోఅబ కితాబుల్ ఫజాయిల్, సంపుటి 11, పుట 121, హదీస్ 32548, ప్రచురణ అర్రషద్‌నా షరూన అర్రియాజ్ 2004).

హష్షామ్ బిన్ ఉర్వా తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు: వారు ఇలా తెలిపారు: హ॥రజత్ ఉమర్ రజి సిరియా వచ్చినప్పుడు మేము చూశాము. వారి చొక్కా వెనుక భాగంలో చిరిగిపోయి ఉన్నది. ఆ చొక్కా చాలా మందంగా కూడ ఉన్నది. నేలకు తాకునంత పొడువుగా ఉన్నది. ఇలాంటి చొక్కాలను రోమన్‌లు ధరించేవారు. మొత్తానికి వారు ఆ చొక్కాను అజ్‌రియా తయాఅయిలా తెగల వారి వైపు ఇచ్చి పంపారు. ఇది సిరియాలోని ఒక నగరం పేరు. ఈ నగరం సిరియాలోని ఖుల్జూమ్ సముద్రపు అంచున ఉన్నది. మొత్తానికి కథకుడు ఈ విధముగా తెలిపాడు. అతడు ఆ చొక్కాను ఉతికి ఆరేసాడు. ఆపై అతుకులు వేశాడు. హ॥రజత్ ఉమర్ రజి కోసం ఖుబ్‌తురి చొక్కా కూడ సిద్ధం చేయబడింది. కత్తాన్‌లో నేయబడిన సున్నితమైన తెల్లటి వస్త్రాన్ని ఖుబ్‌తురి వస్త్రం అని అంటారు. ఆ తరువాత అతడు ఆ రెండు చొక్కాలను తీసుకొని హ॥రజత్ ఉమర్ రజి వద్దకు వచ్చాడు. హ॥రజత్ ఉమర్ రజికు ఖుబ్‌తతురి చొక్కాను ఇచ్చడు. హ॥రజత్ ఉమర్ రజి ఆ చొక్కాను పట్టుకున్నారు. దానిని తాకారు. మరల ఇలా అన్నారు. ఇది చాలా సున్నితముగా ఉన్నది. ఆపై ఆ చొక్కాను అతనికే ఇచ్చివేశారు. నాకు నా చొక్కానే ఇవ్వుము. ఎందుకనగా ఇతర చొక్కాల కంటే ఆ చొక్కా చెమటను అధికముగా పీల్చుకుంటుంది. (ఇబ్నే ఉబై షోఅబ కితాబుల్ అల్ బఅస వస్సిరాయ, సంపుటి 11, పుట 580-581, హదీస్ 34427, ప్రచురణ అర్రషద్‌నా షరూన అర్రియాజ్ 2004)(తాజుల్ ఉరూస్ సంబల్ పద బంధం) చినిగిన ఆ చొక్కాకు అతుకు వేశావు కదా! అదే మంచింది.

హ॥రజత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా తెలిపారు: నేను హ॥రజత్ ఉమర్ రజిను వారు అమీరుల్ మోమినీన్‌గా ఉన్న సమయంలో కూడ చూశాను. ఆ సమయంలో వారి చొక్కాకు భుజాల మధ్యలో మూడు చర్మపు అతుకులు ఉన్నాయి. మరొక కథనములో ఈ విధముగా గలదు దీనిని కూడ హ॥రజత్ అనస్ రజియే ఉల్లేఖించారు: నేను హ॥రజత్ ఉమర్ రజి ధరించిన చొక్కాకు


**పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు**

ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసించుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171).

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

**పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు**

ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138)

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

వారి రెండు భుజాల మధ్యలో నాలుగు చర్మపు అతుకులు ఉండడాన్ని చూశాను. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 249, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1990).

మొత్తానికి హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావన కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్ ఇక ముందుకూడ కొనసాగుతుంది.

ఇప్పుడు నేను ఒక మృతుని గూర్చి ప్రస్తావించెదను. ఇన్షా అల్లాహ్ జుమా నమాజ్ తరువాత జనాజ నమాజ్ కూడ చదివించెదను. మృతులు డాక్టర్ తాసీర్ ముజ్‌తబా గారు. వీరు ఫజలే ఉమర్ ఆసుపత్రిలో డాక్టర్‌గా సేవలందిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం 70 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వారు అనేక జబ్బులకు గురైనారు. కాని ఒక్కసారిగా వారి ఆరోగ్యం క్షీణించిపోయింది. అలా క్షీణిస్తూనే వారు ప్రాణాలు కోల్పోయారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

డాక్టర్ గారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తండ్రి బందువైన సయ్యద్ ఫఖరుల్ ఇస్లాం గారి ద్వారా వచ్చింది. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. కాని డాక్టర్ తాసీర్ ముజ్‌తబా గారి తండ్రి గులాం ముజ్‌తబా గారు విద్యార్థి దశలోనే అనగా 1938వ సంవత్సరంలో బైఅత్ చేసి, అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహు స్సాలీస్ రహ్మ గారు నుస్రత్ జహాం స్కీం మేరకు అంకితం చేసుకొనుటకు ప్రోత్సహించగా డాక్టర్ తాసీర్ గారి తండ్రి డాక్టర్ గులాం మజ్‌తబా గారు అప్పటికి కరాచిలో సివిల్ సర్జన్‌గా సేవలందిస్తున్నప్పటికి ఆ ప్రోత్సహం మేరకు వారు అక్కడి నుండి పెంచన్‌ను తీసుకొని, జీవితాన్ని అంకితం చేస్తూ 1970లో ఆఫ్రికాకు వెళ్ళిపోయారు. అలా వారు 1999 వరకు ఘానా, నైజీరియా, సేరిలేవన్‌లో సేవలందించారు. డాక్టర్ తాసీర్ ముజ్‌తబా గారు కూడ తమ విద్యను పూర్తి చేసుకొని వైద్యవిద్యను అభ్యసించారు. ఆ తరువాత సుమారు 2 సంవత్సరాల వరకు సైన్యంలో డాక్టర్‌గా సేవలందించారు. ఆ తరువాత కరాచిలోని సివిల్ ఆసుపత్రిలో సేవలందించారు. ఆ తరువాత కరాచిలోని జిన్నాహ్ ఆసుపత్రిలో సేవలందించారు. ఆ తరువాత వారు కూడ 1982 లో 3 సంవత్సరాల కోసం జీవితాన్ని అంకితం చేశారు. అలా వారు ఘానాకు చేరుకున్నారు. అక్కడ ఒక టీచిమాన్ ఆసుపత్రిలో ఉంటూ సేవలందించారు. ఆ తరువాత వారికి ఓసే కేరో ఆసుపత్రిలో సేవలందించు భాగ్యమును పొందారు. ఆ ఆసుపత్రిని వారి తండ్రిగారే ప్రారంభించారు. అక్కడ వారు వారి తండ్రితో కలసి 3 సంవత్సరాల వరకు సేవలందించారు. వారి తండ్రి ద్వారానే సర్జన్ వృత్తిలో ప్రావీణ్యతను పొందారు. వారి తండ్రి గారు చాలా అనుభవం గల సర్జన్. మొత్తానికి ఘానాలో డాక్టర్ తాసీర్ గారికి సుమారుగా 23 సంవత్సరాల పాటు సేవలందించు భాగ్యము లభించినది. ఆ తరువాత వారు మరో 17 సంవత్సరాలు ఫజలే ఉమర్ ఆసుపత్రి రబ్వాలో సేవలందించారు. ఇలా మొత్తానికి వారు ఇలా సుమారుగా 40 సంవత్సరాలుగా సేవలందించు భాగ్యమును పొందారు.

సయ్యద్ దావూద్ ముజఫ్ఫర్ షా మరియు సాహెబ్జాదా అమతుల్ హకీం గార్ల కుమార్తె అమతుర్రవూఫ్ గారితో డాక్టర్ తాసీర్ ముజ్‌తబా గారి వివాహం జరిగింది. సాహెబ్జాదా అమతుల్ హకీం గారు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజిగారి కుమార్తే. డాక్టర్ గారికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. వారి కుమార్తెయే నా కోడలు.

వారి శ్రీమతి అమతుర్రవూఫ్ గారు ఇలా తెలిపారు: వారు అనారోగ్యంగా ఉన్న రోజులలో నేను వారిని పరామర్శించుటకు వెళ్ళినప్పుడు వారు నాతో హుజూర్ అన్వర్‌కు సలాంలు తెలుపమని చెప్పారు. నాకు వారు సలాంలు పంపించారు. మరల వారు ఇలా తెలిపారు: ఈ సారి వారు సలాం చెప్పిన విధానాన్ని చూసినచో అదే వీడ్కోలు సలాంగా అనిపించినది. మరల ఇలా తెలిపారు: ఒకసారి ఘానాలో చాలా తీవ్రముగా అనారోగ్యానికి గురైనారు. చాలా బాధతో రాత్రిని గడిపారు. చాలా భయంకరమైన పరిస్థితి నెలకొన్నది. ఫజర్ సమయంలో ఎవరో సలాంలు చెబుతున్నారు వెళ్ళి వారు ఎవరో చూడుము? అని అన్నారు.అందుకు నేను తలుపులు మూసి ఉన్నాయి. ఎవరు లోనికి రాలేరు అని సమాధానం ఇచ్చాను. ఒక గంట తరువాత మరల వారు నన్ను పిలిచి సలాం చెప్పిన శబ్దం వినిపిస్తుంది. ఎవరో సలాం చెప్పారు అని అన్నారు. ఆ తరువాత అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారి ఆరోగ్యం కుదటపడింది. చివరికి ఆరోగ్యవంతులైనారు. వారి కోసం నేను దుఆ కూడ చేశాను. ఆ తరువాత మరల ఇలా తెలిపారు. వారి వయస్సు పెరిగిపోయిందని నాకు ఘానాలో తెలిపారు. చాలా వినమ్రత గలవారు, నిస్వార్ధ పరులు, ఎవరికి ఎలాంటి హాని తలపెట్టని వ్యక్తులు, ఏనాడు ఎవరిని గూర్చిచెడుగా మాట్లాడే వారు కాదు. ఇతరుల లోపాలను ఎత్తి చూపేవారు కాదు, ఎవరిని గూర్చి ఫిర్యాదు చేసేవారుకాదు, ఒకవేళ ఎవరైన ఏదైన అన్నచో అప్పుడు కూడ మౌనంగానే ఉండిపోయేవారు.

డాక్టర్ గారి సోదరుడు ఇలా తెలిపారు: సమయం గడిచిన తరువాత కూడ రోగులను పరీక్షించడాన్ని మేము అనేక సార్లు చూశాము. అందుకు డాక్టర్ గారు ఇలా సమాధానం ఇచ్చేవారు: ఇతర డాక్టర్లు రోగులను చాలా తక్కువగా చూస్తుంటారు. ఆ రోగి ఆసుపత్రికి వచ్చి తిరిగి వెళ్ళినచో బాగుండదు, కావున నేను వారిని చూస్తుంటాను . ఇతర డాక్టర్ల భారాన్ని, బాధ్యతలను కూడ వారే మోసేవారు. ఎంతో ఉత్తమ స్వభావం గలవారు. చాలా తక్కువగా మాట్లాడేవారు. సెక్యూరుటి మరియు ఆసుపత్రిలో పనిచేయు వ్యక్తులు వారిని గూర్చి ఇలా చెప్పారు: ఎల్లప్పుడు చిరునవ్వు చిందిస్తూ వారి మంచి చెడులను గూర్చిఅడిగి తెలుసుకునేవారు. సాధారణముగా రోగులకు మరియు ప్రత్యేకించి అహ్మదీ రోగులకు వారు శ్రద్ధతో వైద్యం చేసేవారు. ఒకవేళ ఎవరైన ఆసుపత్రి సమయంలో కాకుండా ఇతర సమయాలలో వచ్చినచో వారి నుండి ఫీజు తీసుకోకుండానే వారికి మందులు వ్రాసి ఇచ్చేవారు. జామిఅ అహ్మదియ్య రబ్వా యొక్క ప్రిన్సిఫల్ ముబష్షిర్ గారు ఇలా తెలిపారు: కొన్ని కొన్ని సందర్భాలలో వారితో కూర్చునే అవకాశం లభించినది. వారు చాలా తక్కువగా సంభాషించేవారు. చాలా సున్నితముగా, మధురముగా, ప్రేమతో, ఆధరిస్తూ ఎంతో వినయ పూర్వకముగా మాట్లాడేవారు. ఇంతటి వినమ్రత, విధేయత, సాధారణ తత్వం మరెవరిలో కూడ నేను చూడలేదు. ఆసుపత్రికి వచ్చే పేద రోగులు కూడ వారిని గూర్చి గొప్పగా చెప్పుకునేవారు. ఆ మాటలు విన్నచో ఆసుపత్రిలో ఇలాంటి డాక్టర్లు కూడ ఉన్నారా? అని చాలా ఆశ్చర్యం మరియు ఆనందం కూడ కలిగేవి. మరల వారు ఇలా తెలిపారు: నేను ముందుగా తెల్పినట్లుగా డాక్టర్ గారు రోగులను సమయం దాటిన తరువాత కూడ చూస్తుండేవారు. సమయం ముగిసిన తరువాత తన గది నుండి బయటికి వెళ్ళుచుండగా ఒకవేళ ఎవరైన రోగి వచ్చినచో వారిని తీసుకొని మరల తన గదికి వచ్చి ఆ రోగిని పరిక్షించేవారు. ఒక విధముగా చెప్పదలచినచో ఆ రోగి కోసమే ఎదురు చూస్తున్నట్లుగా ఉండేవారు. పేదల పెన్నిది.

2004లో నేను ఆఫ్రికా పర్యటనకు వెళ్ళినప్పుడు అతహర్ జుబైర్ గారు వీరు జర్మని హ్యూమానిటి ఫస్ట్‌కు చైర్మన్‌గా కొనసాగుతున్నారు నాతో ఇలా అన్నారు: ఘానాలో మరియు ఇతర ప్రాంతాల పర్యటల సమయంలో డాక్టర్ గారు నాకు తోడుగానే వచ్చారు. బెనీన్‌కు కూడ వెళ్ళాము. అతహర్ జుబైర్ గారు మరల ఇలా తెలిపారు: కలత చెందుతున్న ఒక మహిళను

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**నూరుల్ ఇస్లాం శాఖ:**
అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 02-09 DEC 2021 Issue No. 48-49.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

డాక్టర్ గారు గుర్తించారు. ఆ తరువాత ఆ మహిళకు ఉన్న సమస్య ఏమిటో తెలుసుకోండి అని అన్నారు. అందుకు ఆ మహిళ నేను ఖలీఫతుల్ మసీహ్‌ని చూడడానికి వచ్చాను. నా వద్ద ఉన్న మొత్తం ఖర్చు అయిపోంది. తిరిగి వెళ్ళిపోవడానికి నా దగ్గర డబ్బులు లేవు అని సమాధానం ఇచ్చినది. అందుకు డాక్టర్ గారు వెంటనే 30వేల ఫ్రాంక్ సిఫాలను అందించారు. మరల ఇలా తెలిపారు. ఆ కాలంలో సాధారణగా అంత డబ్బు ఒక ఉన్నత ఉద్యోగి యొక్క ఒక నెల జీతంగా చెల్లించబడేది. కాని డాక్టర్ గారు వెంటనే చెల్లించారు.

హనీఫ్ మహ్మూద్ గారు ఈ విధముగా వ్రాసారు: ఎంతో మధ్యస్థత్వం గలవారు. విధేయత గలవారు. జీవిత సమర్పితులతో చాలా గౌరవముగా, మర్యాదగా వ్యవహరించేవారు. ఒకసారి హనీఫ్ గారి శ్రీమతి అనారోగ్యానికి గురైనది. వారికి చికిత్స చేశారు. మరల వారు ఇలా తెలిపారు: మేము కేవలం వారిని సంప్రదించుటకు మాత్రమే వెళ్ళాము. వైద్యం కోసం వెళ్ళలేదు. కాని డాక్టర్ గారు చిట్టి ఏది? అని అడిగారు. అందుకు మేము చిట్టి తీసుకోలేదు అని జవాబు ఇచ్చాము. డాక్టర్ గారు వెంటనే తమ సహాయకున్ని పిలిచి తన జేబులో నుండి 100 రూపాయలను తీసి అతనికి ఇస్తూ చిట్టి వ్రాయించుకొని రమ్మని అన్నారు. ఆ తరువాత మేము ఎంత బలవంత పెట్టిన కూడ వారు మా నుండి డబ్బులు తీసుకోలేదు. మానవ రూపంలోఒక అమాయక ముఖము కనిపిస్తున్నప్పటికి వారు మాత్రం కన్నులకు కనిపించే ఒక దేవదూత లాంటి వారు. మౌన స్వభావం గలవారు. మస్జిద్ ముబారక్‌లో నమాజ్ చదవడానికి వచ్చినప్పుడు కూడ చాలా మౌనంగా వచ్చి కూర్చునేవారు, ఎక్కువ సమయం నమాజ్‌లు చదివేవారు.

డాక్టర్ ముజఫర్ చైద్రీగారు ఇలా తెలిపారు: వీరు యూరాలజిస్ట్. యు.కేలో ఉంటారు. వీరు కూడ రబ్వాకు వఖ్ఫేఆర్జి కొరకు వస్తూ పోతూ ఉంటారు. వీరు కూడ ఇలా తెలిపారు. చాలా మౌనంగా ఉండేవారు. చాలా దయగల స్వభావం, సానుభూతి గలవారు. ప్రజలకు మరింత మెరుగ్గా సేవలందించడం కోసం క్రొత్త క్రొత్త పనులను నేర్చుకునే ఆసక్తి గలవారు. మరల ఇలా తెలిపారు. నేను వఖ్ఫే ఆర్జికోసం వెళ్ళిన ప్రతిసారి వారి కార్యాలయంలోనే కూర్చునేవాడిని. ఆ సమయంలో ఎంత వారించిన కూడ వినకుండా వారు తమ కుర్చిలో నన్ను కూర్చోబెట్టి వేరొక చోట వారు కూర్చొని రోగులను పరీక్షించేవారు.

వకీలుల్ మాల్ తహ్‌రీకే జదీద్ రబ్వా లుక్మాన్ గారు ఈ విధముగా తెలిపారు: వారిలో అనేక ప్రత్యేకతలు కనిపించేవి. ఆర్థిక త్యాగాలలో చాలా ముందుండేవారు. వారు పాకిస్తాన్‌కు వచ్చిన నాటి నుండి ప్రతి సారి వారు తహ్‌రీకే జదీద్ చందాను ప్రకటన జరిగిన వెంటనే స్వయముగా వచ్చి చందాను చెల్లించేవారు. మరల ఇలా వ్రాసారు: ఎల్లప్పుడు మానవజాతికి సేవ చేయాలనే దృక్పథం ఉండేది. అవసరం వచ్చినచో ఎల్లోపతి మందులే గాకుండా హెూమియోపతి డాక్టర్లను కూడ సంప్రదించమని సలహాలు ఇచ్చేవారు. ఆ విధముగా వైద్యం చేసేవారు.

డాక్టర్ నయీం గారు ఈ విధముగా తెలిపారు: ప్రస్తుతం వీరు అసోకోరే ఆసుపత్రికి ఇంచార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారు ఇలా తెలిపారు: డాక్టర్ గారు సుమారు 21 సంవత్సరాల పాటు ఇంచార్జ్‌గా అసోకోరేలో బాధ్యతలు చేపట్టారు. నేడు వారి మృతిని గూర్చి తెలుసుకొని ఇక్కడి ప్రజలు మరియు ఈ ప్రాంత ప్రజలు ఆసుపత్రికి వచ్చి డాక్టర్ గారితో వారికి ఉన్నటు వంటి అనుబంధాన్ని గూర్చి తెలిపారు. అందరు దు:ఖంలో మునిగిపోయారు. ఎంతో విచారంను వ్యక్త పరిచారు. వారందరు తెల్పిన విషయాలు ఇవే. డాక్టర్ గారు చాలా మంచివారు, తక్కువ మాట్లాడేవారు, తమ పనికే అధిక ప్రాధాన్యతను ఇచ్చేవారు. పేదలను అక్కున చేర్చుకునేవారు. ఆతిథ్య మర్యాధలు చేసేవారు. వారికి ప్రాపంచిక విద్యతో పాటు జమాఅత్ పుస్తకాలను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను చాలా అధికముగా చదివేవారు. మరల డాక్టర్ నయీం గారు ఇలా తెలిపారు: డాక్టర్ గారు ఆసోకోరేలో ఉన్నటు వంటి అహ్మదీ ఆసుపత్రిలో నిస్సందేహముగా సర్జరీబాధ్యతలను ఎంతో గొప్పగా నెరవేర్చారు. వాటి ఫలాలనే నేడు మేము ఆయా రోగుల రూపంలో చూస్తున్నాము. అంతేగాకా పశ్చిమా ఆఫ్రీకాకు చెందిన అనేక దేశాల నుండి వైద్యం చేయించుకోవడం, స్వస్థత పొందడం కోసం ఈ ఆసుపత్రికి వస్తుంటారు. వారందరు తమ ఆఫ్రికన్ భాషలో ఎంతో సామాన్యముగా ముజ్‌తబా గారి పేరును ఉచ్చరిస్తుంటారు. తాసీర్ ముజ్‌తబా వారి పూర్తి పేరు కాగా, ప్రజలు మాత్రం డాక్టర్ మజ్‌తబా గానే గుర్తుంచుకున్నారు. వారి తండ్రి గారు కూడ చాలా కాలం ఈ ప్రాంతంలో సేవలందించారు. ఆ పేరు కారణంగానే వీరి పేరు కూడ నేటికి ఉచ్చరించబడుతున్నది. వారు ఆసుపత్రి ప్రహారిలోనే ఎంతో ఆకర్షవంతమైన మస్జిద్‌ను కూడ నిర్మించారు.

మొత్తానికి డాక్టర్‌గారు ఎంతో నిస్వార్థముగా, మానవ సేవ చేశారు. తమ వృత్తిని వారు కేవలం సేవ కొరకు ఉపయోగించారు. వారి తండ్రిలో మరియు వారిలో నేను ఒక ప్రత్యేకతను చూశాను. పేద ప్రజలకు వైద్యం చేయడమే గాకుండా, వారికి మందులు అందించుటకు, భోజన ఏర్పాట్లు చేయుటకు నగదును ఇచ్చేవారు. ఈ క్రమంలోనే వారు కోడిగ్రుడ్లను, పాలను తెప్పించి నిల్వ చేసేవారు. వాటిని రోగుల బలహీనతను దూరం చేయడం కోసం రోగులకు ఇచ్చేవారు. మందులు కూడ ఉచితముగా ఇచ్చేవారు. ఉచిత భోజన ఏర్పాట్లు కూడ చేసేవారు. వీటిని తీసుకోండి మీ ఆరోగ్యం కుదుట పడుతుందని తెలిపేవారు.

డాక్టర్ గులాం ముజ్‌తబా గారు కూడ ఘానాలో చాలా కాలం సేవలందించారు. కాని డాక్టర్ తాసీర్ ముజ్‌తబా గారు ఆ సేవలను ఇంకా ముందుకు తీసుకవెళ్ళారు. నాకు తెలిసిన ఘానా ప్రజలు కూడ వారిని గూర్చి చాలా గొప్పగా చెబుతుండగా నేను విన్నాను. మొత్తానికి వారు నిజమైన అంకిత స్ఫూర్తిని నెరవేర్చుతూ సేవలందించారు. వారు వెళ్ళిన ప్రతి చోట జీవిత సమర్పితులకు కూడ వైద్యం చేసేవారు. వారి ఇంట్లో అతిథులు కూడ బస చేస్తారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు పర్యటనకు వెళ్ళినప్పుడు కూడ వారి ఇంట్లోనే బస చేశారు. ఆతిథ్యం వారి ప్రత్యేకత.

హనీఫ్ గారు మరల ఇలా వ్రాసారు: వారు ఒక దేవదూత. నిశ్చయముగా వారు నేలపై నడుస్తున్న దేవదూత. అల్లాహ్ తాలా వారికి తన కరుణతో సత్కరించునుగాకా! వారి స్థాయిని అంతస్తును పెంచును గాకా!. ఆతిథ్య విషయంలో నేను కూడ ఒక విషయాన్ని చెప్పదలిచాను. ఆతిథ్యం కూడ ఇంట్లో భర్తకు భార్య తోడుగా నిలిచినప్పుడు భర్త ఆతిథ్య మర్యాదలు చేయగలడు. వారి శ్రీమతి కూడచాలా ఆతిథ్య పరురాలు. వారి ఆరోగ్యం మరియు వయస్సు కొరకు కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారికి ఆరోగ్యకరమైన వయస్సును ప్రసాదించుగాకా!. వారి పిల్లలకు కూడ అట్టి సత్కార్యములను అలవర్చుకునే భాగ్యమును ప్రసాదించుగాకా!. వారు కూడ తమ తల్లికి సేవచేయు హక్కును చెల్లించు భాగ్యమును పొందుదురు గాకా!.

.................సమాప్తం.................

**126 వ ఖాదియాన్ వార్షిక బహిరంగ సభ దివి: 24, 25, 26, డిసెంబర్ 2021 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలలో నిర్వహించబడును.**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz